**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను


ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :111 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, గురువారం.13.03.2025 పేజీలు :8, వెల : రూ.4


## 14న "జయకేతనం" పేరుతో జనసేన ఆవిర్భావ సభ

పిఠాపురం,పలనాడు జ్యోతి : ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న 'జయకేతనం' సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని మనోహర్ అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠాపురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ఆయన వివరించారు.




## పార్టీ ఫిరాయింపులపై సుప్రీం సీరియస్ - 25లోగా కౌంటర్ దాఖలకు ఆదేశం

**అనర్హత పిటిషన్లపై విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం**
**బీఆర్ ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు**
**నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌కు తెలిపిన సుప్రీంకోర్టు**
**అసెంబ్లీ సెక్రెటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ**
**తాజా విచారణలో కీలక వ్యాఖ్యలు చేసిన న్యాయమూర్తులు**

హైదరాబాద్, పలనాడు జ్యోతి : పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. నోటీసులు అందుకున్న వారు ఈ నెల 25వ తేదీలోగా ఎట్టి పరిస్థితుల్లో కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ.. జనవరి 15వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌పై.. పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ)ను దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికపూడి గాంధీపై కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, అన్ని పిటిషన్లను ఒకే దగ్గర కలిపి సుప్రీం ధర్మాసనం విచారణ చేపడుతోన్న విషయం తెలిసిందే.





నోటీసులు అందుకునే వారు

ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలంటూ ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు అందాయి. అదేవిధంగా అసెంబ్లీ సెక్రటరీతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘంతో పాటు, పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో తాజాగా పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## చెప్పుడు మాటలు వినడం వల్లే జగన్ పతనం - విజయసాయిరెడ్డి

అమరావతి, పలనాడు జ్యోతి బీ మీ చుట్టూ ఉంటే వారి మాటలు విని తప్పుదోవ పట్టకూడదని తాను వైఎస్ఆర్‌సీపీ చీఫ్ వైఎస్ జగన్ ను కోరినట్టుగా మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పారు. కాకినాడ పోర్టు అంశానికి సంబంధించి నమోదైన కేసులో సీఐడీ విచారణకు విజయసాయిరెడ్డి బుధవారం హాజరయ్యారు. విచారణ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కోటరీకి అనుకూలంగా ఉన్న వారినే జగన్ వద్దకు తీసుకెళ్తారని ఆయన విమర్శించారు. మీ మనసులో తనకు స్థానం లేదని.. అందుకే తాను పార్టీని వీడాలని నిర్ణయం తీసుకున్నానని విజయసాయిరెడ్డి చెప్పారు. పార్టీలో చోటుచేసుకున్న పరిణామాలతో తన మనసు విరిగిపోయిందని ఆయన అన్నారు. పార్టీకి రాజీనామా చేస్తున్నానని తాను జగన్ కు చెప్పానన్నారు. ఆ సమయంలో ఆయన లండన్ లో ఉన్నారన్నారు. కానీ, తనను పార్టీలో ఉండాలని జగన్ తనను కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. తాను పార్టీ మారిన సమయంలో తనపై జగన్ చేసిన విమర్శలపై కూడా ఆయన కౌంటరిచ్చారు. ప్రలోభాలకు తాను లొంగలేదని, విశ్వసనీయతను కోల్పోలేదన్నారు. ఎవరి బెదిరింపులకు కూడా తాను భయపడలేదని ఆయన స్పష్టం చేశారు. జగన్ తో అప్పుడు ఎలా ఉన్నానో.. ఇప్పుడు అలానే ఉన్నానని ఆయన వివరించారు. జగన్ లోనే మార్పు వచ్చిందని ఆయన చెప్పారు. కోటరీ నుంచి ఎప్పుడు జగన్ బయటపడతాడో అప్పుడే అతనికి రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు. వైఎస్ఆర్‌సీపీలోకి తాను తిరిగి వచ్చే అవకాశమే లేదన్నారు. రాజకీయాలకు వచ్చే అవకాశమే లేదన్నారు. తాను వ్యవసాయం చేసుకుంటానని ఆయన అన్నారు. కాకినాడ



పోర్టు అంశంలో జగన్ కు సంబంధం లేదని తాను విచారణలో చెప్పానన్నారు. ఈ విషయంలో విక్రాంత్ రెడ్డికి సంబంధం ఉందన్నారు. కేవీ రావు ఎవరో కూడా తనకు తెలియదని ఆయన అన్నారు. వైవీ సుబ్బారెడ్డి అమెరికా వెళ్తే కేవీ రావు ఇంట్లోనే ఉండేవారని ఆయన ఆరోపించారు.

## తెలంగాణ ఉద్యమానికి పునాదులు నిరుద్యోగులే : రేవంత్

హైదరాబాద్, పలనాడు జ్యోతి : నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలన్నారు. "కాంగ్రెస్



ప్రభుత్వం వచ్చాక 50వేలకు పైగా నియామకాలు చేపట్టాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించాం. గతంలో సంతలో సరకులా ప్రశ్నపత్రాలు అమ్మారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 36. 7 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ. 25 వేల వరకు ఖర్చవుతుంటే.. ప్రభుత్వ బడుల్లో రూ. లక్ష వరకు ఖర్చవుతోంది. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలి. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైంది. విద్యాశాఖను ప్రక్షాళన చేసి ప్రభుత్వం అండగా ఉంది. విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ. 21,650 కోట్లు కేటాయించాం" అని సీఎం వివరించారు.

## ప్రతి జంట ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలి : చంద్రబాబు


అమరావతి, పలనాడు జ్యోతి : ప్రతి ఆడబిడ్డ ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలను కనాలి.. దీనిపై రాబోయే రోజుల్లో మానిటర్ చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తాజాగా ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యంగా మహిళా సాధికారితను మాటల్లో చెప్పడం కాదని.. చేతల్లో చేసి చూపించాలన్నారు. టీడీపీతోనే మహిళా సాధికారిత ప్రారంభమైందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కుకు తొలిసారి ఎన్టీఆర్ కల్పించారని గుర్తు చేసారు.

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు

తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి గతంలో సీఎంగా ఉన్నారు. ఇచ్చిన ఆస్తిని వెనక్కి తీసుకునేందుకు కోర్టుకు వెళ్లారు. ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సిన వ్యక్తే.. తల్లి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వలేదని తెలిపారు. మా ప్రభుత్వ హయాంలో తొలిసారి విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు. దీంతో వారు బాగా చదువుకున్నారు. ప్రస్తుతం మహిళలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఆడబిడ్డ పుడితే రూ.5వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేశామని తెలిపారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు.

మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం.

డీలిమిటేషన్ పూర్తయితే దాదాపు 75 మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని తెలిపారు సీఎం చంద్రబాబు. పసుపు, కుంకుమ కింద రూ.10 వేల చొప్పున




రూ.9,689 కోట్లు ఇచ్చాం. మహిళలకు భద్రత, నమ్మకాన్ని కలిగించాం. తెలుదేశం పార్టీ.. తెలుగింటి ఆడపడుచుల పార్టీ. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. డ్వాక్రాలో మహిళలు రూపాయి పొదుపు చేస్తే నేనూ రూపాయి ఇచ్చాను. డ్వాక్రా సంఘాల మద్దతుతో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

## మేలో తల్లికి వందనం.. చంద్రబాబు కీలక ప్రకటన

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. తల్లికి వందనం నిబంధనలపై క్లారిటీ ఇచ్చింది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీలో మాట్లాడిన చంద్రబాబు.. తల్లికి వందనం పథకాన్ని మే నుంచి అమలు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే తల్లికి వందనం పథకం నిబంధనలపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే వారందరికీ తల్లికి వందనం పథకం అమలు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇంట్లో బడికి వెళ్లే ఐదుగురు పిల్లలున్నా ప్రతి ఒక్కరికీ ఏడాదికి రూ. 15 వేలు తల్లి ఖాతాలో జమ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

మహిళా సాధికారత

మరోవైపు గతంలో తానే కుటుంబ నియంత్రణ పాటించాలని చెప్పానన్న చంద్రబాబు.. ప్రస్తుత అవసరాల దృష్ట్యా జనాభాను పెంచాలని తానే చెప్తున్నానని



అన్నారు. మహిళా ఉద్యోగులకు ఎంత మంది పిల్లలకైనా ప్రసూతి సెలవులు ఇస్తామని చంద్రబాబు తెలిపారు. ఏపీ ప్రభుత్వం మహిళలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు చంద్రబాబు. మహిళా సాధికారత తెలుగుదేశం పార్టీతోనే ప్రారంభమైందని..మహిళలకు ఆస్తిలో హక్కును ఎన్టీఆర్ తొలిసారిగా కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విద్యా, ఉద్యోగాల్లో తొలిసారిగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని చంద్రబాబు చెప్పారు. ఆడపిల్ల పుడితే రూ.5 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశామనీ.. మహిళలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించామని గుర్తు చేశారు. డీలిమిటేషన్ జరిగితే ఏపీ అసెంబ్లీలోకి సుమారు 75 మంది మహిళలు వస్తారని చంద్రబాబు తెలిపారు. మహిళల కోసం పసుపు, కుంకుమ, దీపం పథకం, డ్వాక్రా సంఘాలు వంటి కార్యక్రమాలను అమలు చేశామని వివరించారు. ఇక ఏపీ రాజధాని అమరావతి బతికి ఉందంటే అందుకు కారణం మహిళలు చూపించిన చొరవేనని చంద్రబాబు కొనియాడారు.

## సినీ నటి జెత్వానీ కేసు.. ముగ్గురు ఐపీఎస్‌ల సస్పెన్షన్ పొడిగింపు

అమరావతి: తప్పుడు కేసులో ముంబయి సినీ నటి కాదంబరీ జత్వానీని అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేసిన వ్యవహారంలో ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులపై సస్పెన్షన్‌ను ప్రభుత్వం మరో ఆరు నెలలు పొడిగించింది. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు విజయవాడ మాజీ సీపీ కాంతిరాణా తాతా ఐపీఎస్ అధికారి విశాల్ గున్ని సస్పెన్షన్‌ను సెప్టెంబరు 25 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ముగ్గురూ అఖిలభారత సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగాలపై రివ్యూ కమిటీ సిఫారసు తర్వాత ఐపీఎస్‌ల సస్పెన్షన్ పొడిగిస్తున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

# భారత్, మారిషస్ మధ్య 8 కీలక ఒప్పందాలు – మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం!

మారిషస్,పలనాడు జ్యోతి : భారత్, మారిషస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా 8 కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. వాణిజ్యం, సముద్ర భద్రత సహా 8 కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా ఈ ఒప్పందాలు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ 2 రోజుల పర్యటన కోసం మారిషస్ వెళ్లారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఈ కీలక ఒప్పందాలు జరిగాయి.

దీని ప్రకారం, ఇరుదేశాలు క్రాస్బోర్డర్ లావాదేవీల కోసం జాతీయ కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడం, సముద్ర డేటాను పంచుకోవడం, మనీలాండరింగ్ను ఎదుర్కోవడానికి ఉమ్మడిగా కృషి చేయాలని ఒప్పందం చేసుకున్నాయి. అంతేకాదు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) రంగంలో పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించాయి.

గ్లోబల్ సౌత్ అభివృద్ధే ధ్యేయం!

ఈ సందర్భంగా మోదీ పేద దేశాల (గ్లోబల్ సౌత్) అభివృద్ధి కోసం మాట్లాడారు. గ్లోబల్ సౌత్ అయినా, ఆఫ్రికా ఖండం అయినా మారిషస్, భారత్కు కీలక భాగస్వామి అని మోదీ అన్నారు. ఇరు దేశాలను అనుసంధానించేది హిందూ మహాసముద్రం మాత్రమే కాదనీ, సంస్కృతి, సంప్రదాయాలు కూడా అని పేర్కొన్నారు. మారిషస్లో కొత్త పార్లమెంట్ భవన నిర్మాణానికి భారత్ సహకరించనుందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రజాస్వామ్యానికి తల్లి వంటి భారత్ నుంచి మారిషస్కు ఇదొక కానుకగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు.

మారిషస్ పర్యటనలో భాగంగా తొలుత ఆ దేశ ప్రధాని నవీన్చంద్ర రామ్గులాంతో మోదీ భేటీ అయ్యారు. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పలు ప్రకటనలు చేశారు. ఈ కార్యక్రమం తర్వాత రాజధాని పోర్ట్ లూయిలో నిర్వహించిన మారిషస్ 57వ నేషనల్ డే వేడుకల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున మారిషస్ ప్రజలకు నేషనల్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. నేషనల్ డే రోజున మరోసారి అక్కడ ఉండటం తన అదృష్టంగా మోదీ పేర్కొన్నారు. ఈ ఈవెంట్లో ఐఎన్ఎస్ ఇంఫాల్, నేవీ హెలికాప్టర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారత నేవీకి చెందిన ఓ బృందం కవాతు ఆకట్టుకుంది.

విజన్–మహాసాగర్

గ్లోబల్ సౌత్ కోసం విజన్–మహాసాగర్ను ఇరు దేశాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా మారిషస్ భారత్కు కీలక భాగస్వామి అని ప్రధాని నరేంద్ర మోదీ



పేర్కొన్నారు. భారత్–మారిషస్ను అనుసంధానించేది హిందూ మహాసముద్రం మాత్రమే కాదని, సంస్కృతి, సంప్రదాయాలని ప్రధాని మోదీ చెప్పారు. రెండు దేశాల బంధాన్ని మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్య హోదాకు తీసుకెళ్లాలని మారిషస్ ప్రధాని నవీన్చంద్ర రామ్గులాం, తాను నిర్ణయించినట్టు మోదీ తెలిపారు. పదేళ్ల క్రితం "సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్" (%బూా+ూా=%)కు మారిషస్ నుంచే పునాది వేసినట్టు గుర్తు చేశారు. ఈ ప్రాంత శ్రేయస్సు, స్థిరత్వం కోసం సాగర్ విజన్తో ముందుకొచ్చామన్న ఆయన, గ్లోబల్ సౌత్ దేశాల కోసం మహాసాగర్ విజన్ను ప్రకటిస్తున్నట్టు తెలిపారు.

"పదేళ్ల క్రితం, విజన్ "సాగర్" కింద ఈ ప్రాంతంలోని అందరికీ భద్రత ,వృద్ధి అనే పునాదిని వేశాం. గ్లోబల్ సౌత్ కోసం మా విజన్–మహాసాగర్. ఇందులో భాగంగా అభివృద్ధి కోసం వాణిజ్యం, స్థిరమైన వృద్ధి కోసం సామర్థ్య నిర్మాణం, భాగస్వామ్య భవిష్యత్తు కోసం పరస్పర భద్రతను మహాసాగర్ విజన్లో చేర్చనున్నాం."

– నరేంద్ర మోదీ, భారత ప్రధాని

మోదీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

రెండు రోజుల పర్యటనలో భారత ప్రధాని మోదీ మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ప్రదానం చేశారు. ఇది ఇరుదేశాల మధ్య శతాబ్దాలుగా ఉన్న సాంస్కృతిక, చారిత్రక బంధాలకు ప్రతీకగా ఆయన అభివర్ణించారు.

# ప్రతిపక్షంలో కూర్చోవటం కొత్తకాదు..: జగన్

అమరావతి, పలనాడు జ్యోతి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15 ఏళ్లు అవుతుందని.. ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ అని.. ప్రతిపక్షంలో కూర్చోవటం కొత్తకాదని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ప్రతిపక్షంలో ఉన్నామని, కన్నుమూసి కన్ను తీరిచేలోపు ఏడాది గడిచిందని, మరో మూడు, నాలుగేళ్లు గడిస్తే వచ్చేది వైసీపీనేనని అన్నారు. గత వైసీపీ పాలనలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నామని, వైసీపీ ఏదైనా చెప్పిందంటే చేస్తుందన్న నమ్మకమని ఆయన అన్నారు. విద్యా దీవెన, వసతి దీవెనకు సంబంధించి ఇవాళ యాధృచ్ఛికంగా నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవస్థలు మొత్తం నిర్వీర్యం అయ్యాయని జగన్ ఆరోపించారు. ఫీజు రీయంబర్స్మెంట్కు ఏడాదికి రూ. 2800 కోట్లు కావాలని, వసతి దీవెనకు రూ. 1100 కోట్లు కావాలని అన్నారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది రూ. 700 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు. పిల్లలకు కావలసిన కేటాయింపులు చేయాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి



చేస్తోందన్నారు. వైసీపీ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రజల గొంతుకగా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఇవాళ పోరుబాటలో పాల్గొంటున్న యువత, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్నేళ్లుగా వైసీపీతో కలసి నడుస్తున్నా ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని జగన్మోహన్ రెడ్డి అన్నారు.

వైసీపీ యువత పోరు

కాగా గత వైసీపీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టి ఇప్పుడు యువత పోరు పేరిట నాటకాలు ఆడుతోందని టీడీపీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, విజయనగరం రీజియన్ ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర ధ్వజమెత్తారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యా వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిల్లో ఈ ఏడాది ఇప్పటికే కూటమి ప్రభుత్వం రూ.788 కోట్లు చెల్లించిందన్నారు. ఇంకా వైసీపీ హయాంలో పేరుకుపోయిన బకాయిలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విడతల వారీగా చెల్లిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అప్పులు చేసి ఖజానాను ఖాళీ చేసిందని, ఇప్పుడు జగన్మోహన్రెడ్డి యువత పోరు పేరిట కొత్త నాటకం ఆడుతున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని, రహదారులకు గోతులు కూడా పూడ్చలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రహదారులకు మరమ్మతులు చేసినట్టు చెప్పారు. వైసీపీ పాలన వల్ల రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు.

# జగన్ బాగోతం బయటపెట్టిన చంద్రబాబు

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. శాసనసభలో మహిళా సాధికారితపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఓవైపు మహిళా దినోత్సవం జరుపుకుంటున్న సమయంలోనే మహిళల పట్ల వివక్షత చూపడం జరుగుతోందన్నారు. ఎన్టీఆర్ టీడీపీ పెట్టినప్పటి నుంచి ఉమెన్ ఎంపవర్మెంట్కు కృషి చేశారని గుర్తుచేశారు. మహిళా సాధికారిత కోసం నిన్న, నేడు, రేపు టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం జండర్ ఈక్విటీ ద్వారా ఆడవారికి సమాన అవకాశాలు కల్పించడమని తెలిపారు. మహిళా సాధికారిత ప్రారంభం అయ్యింది టీడీపీతోనే అని చెప్పుకొచ్చారు. 1986లో మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు ఇచ్చారన్నారు. తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ ఇదే సభలో ముఖ్యమంత్రిగా ఉన్నారని మాజీ సీఎం జగన్ను ఉద్దేశించి సీఎం విమర్శలు గుప్పించారు. ఇచ్చిన ఆస్తి విషయంలోనూ కోర్టుకు వెళ్లి వెనెక్కి ఇవ్వాలని అడిగారంటూ చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

ఇది సజీవ సాక్ష్యం..

మహిళా విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చామన్నారు. 1995లో మహిళా ఎంపవర్మెంట్ కోసం ఆలోచిస్తూ డ్వాక్రా ఉమెన్ ద్వారా ఎంపవర్ చేయాలని నిర్ణయించామన్నారు. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని తెలిపారు. దీని వల్ల ఆడబిడ్డలు చదువుకున్నారని... వారు కూడా పనిచేయడం ప్రారంభించారన్నారు. సూర్యకుమారి ఐఏఎస్... ఆమె 1996లో గ్రూప్ వన్ ఆఫీసర్గా సెలెక్ట్ అయ్యి ఈరోజు మహిళా శిశు సంక్షేమ శాఖా సెక్రెటరీగా పనిచేస్తున్నారన్నారు. ఆరోజు బెనిఫిషరీ ఈరోజు వారి కోసం పాలసీలు రూపొందిస్తున్నారని.. ఇది సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. పుట్టిన అమ్మాయి భారం కాదు ఇంటికి మహలక్ష్మి అన్నామని... వారి పేరుతో ఓ 5వేలు డిపాజిట్ చేయించామని తెలిపారు. మగపిల్లలు, ఆడపిల్లలకు తేడాలేదని ఆడపిల్లలకు సైకిళ్లు కొనిచ్చినట్లు చెప్పారు.

ఆడ కండక్టర్లు.. శభాష్..

స్పీకర్గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చామన్నారు. 8 శాతంతో ప్రారంభమైన రాజకీయ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో 33 శాతం అయ్యిందన్నారు. ఆడవాళ్లు మగవాళ్ళకంటే తెలివైన వారని.. ఈ విషయం చాట్ జీపీటీని అడిగినా చెపుతుందన్నారు. అమెరికా లాంటి దేశంలో కూడా మహిళల్లో సమానత్వం లేదన్నారు. ఆర్టీసీలో ఆడ కండెక్టర్లు చాలా బాగా పనిచేస్తున్నారని కొనియాడారు. 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఆడబిడ్డలకు ఇప్పించామన్నారు. దీపం 2 కింద మూడు సిలెండర్లు ఇస్తున్నామని..



డ్వాక్రా సంఘాలు లేని ఊరూ లేదు, ఇల్లు లేదన్నారు. 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేస్తామని మహిళల అండ ఉందనే ప్రకటించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

అమరావతి మహిళల ఉద్యమంపై..

అయిదు సంవత్సరాలు అమరావతి మహిళలు ఎంత విరోచితంగా పోరాడారని... వారు చేసిన తప్పేంటి అని అన్నారు. అమరావతి రాజధాని కోసం 29 వేల మంది రైతులు 30 వేల ఎకరాల భూమి రాజధాని కట్టుకోవడానికి ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారన్నారు. వాలంట్రీగా వచ్చి భూములు ఇచ్చారని.. డెవలెప్మెంట్ చేశాక తిరిగి ప్లాట్లు ఇస్తామన్నామని తెలిపారు. ఎక్కడా జరగని ఇలాంటి గొప్ప ప్రయోగం చేస్తే మూడు రాజధానులు అని మూడు ముక్కలు ఆట ఆడారని మండిపడ్డారు. ఇదే అసెంబ్లీలో సమావేశాలు పెట్టి ఈ అసెంబ్లీకి భూమి ఇచ్చిన వ్యక్తులను హింసించారన్నారు. ఇదెక్కడి న్యాయం వాళ్ల భూమి మీద మనం కుర్చున్నామని.. వాళ్ల భూమి మీద మనం పరిపాలిస్తున్నామన్నారు. అయిదే సంవత్సరాలు వారు వీర వనితల్లా పోరాడారని కొనియాడారు. వారి ఇళ్లపై, బాత్ రూంలపై డ్రోన్లు ఎగరేస్తే అప్పటి పాలకులను ఏమనాలంటూ ఫైర్ అయ్యారు. న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్ర చేస్తే వారికి భోజనం చేయడానికి హాలు ఇవ్వకుండా చేస్తే రోడ్డుపై భోజనాలు చేశారన్నారు. మహిళలు చూపిన చొరవవల్లే అమారావతి బ్రతికిందన్నారు. నేడు మరలా ఇక్కడ వారి త్యాగం మూలంగానే సమావేశాలు పెట్టుకోగలుగుతున్నామని.. అమరావతి చరిత్రలో వారి త్యాగం నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# హైకోర్టులో పోసానికి ఎదురుదెబ్బ - మరో కేసులో అరెస్ట్

అమరావతి, పలనాడు జ్యోతి : సీఐడీ పీటీ వారెంట్కు బ్రేక్ వేయాలన్న పోసాని కృష్ణమురళి ప్రయత్నం విఫలమైంది. ఆయన దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ పీటీ వారెంట్ ను రద్దు చేయాలన్న ఆయన విజ్ఞప్తిని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. హైకోర్టు నిర్ణయంతో పోసాని తీవ్ర నిరాశకు గురయ్యారు. ఇక పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలియజేశారు. ఆయన్ని మంగళగిరి మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచేందుకు కర్నూలు నుంచి తీసుకువస్తున్నట్టు పీపీ కోర్టు దృష్టికి



తీసుకువచ్చారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి పోసాని పిటిషన్ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాగా, మరో కేసులో పోసానిని అదుపులోకి తీసుకున్నామని సిఐడి అధికారులు ప్రకటించారు.

# ఆరు నెలల తర్వాత అసెంబ్లీకి వచ్చిన కెసిఆర్


హైదరాబాద్, పలనాడు జ్యోతి : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ చీఫ్, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరయ్యారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం ఉదయం కేసీఆర్ అసెంబ్లీకి చేరుకున్నారు. ఆరు నెలల తర్వాత అసెంబ్లీకి వచ్చిన తమ అధినేతకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆయనకు అసెంబ్లీ గేటు వద్ద స్వాగతం పలికారు. పార్టీ ఎమ్మెల్యేలు వెంటరాగా కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సమావేశమై సభలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా పార్టీ



ఎమ్మెల్యేలకు మాజీ సీఎం కేసీఆర్ పలు సూచనలు చేశారు. సభలో అనుసరించాల్సిన పద్ధతిపై దిశానిర్దేశం చేశారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఎదురుదెబ్బ

హర్యానా :పలనాడు జ్యోతి: హర్యానా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఎదురుదెబ్బ తగిలింది. పది మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పదింటిలో తొమ్మిది స్థానాల్లో బిజెపి గెలిచింది. ఒక స్థానంలో బిజెపి రెబల్ స్వతంత్ర అభ్యర్థి ఇందర్జిత్ యాదవ్ గెలిచారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క స్థానంలో కూడా గెలవలేకపోయింది. మాజీ సిఎం భూపిందర్ సింగ్ హుడా తాలుకా అయిన గురుగ్రామ్, రోహతక్లలో కూడా కాంగ్రెస్కు ఘోర పరాభవం ఎదురైంది. కాగా, ఈ ఎన్నికలు మార్చి 2వ తేదీన



జరిగాయి. పది మున్సిపల్ స్థానాల్లో 8 బై పోలింగ్ సీట్లు. మేయర్, అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మునిసిపల్ ఎన్నికలలో 650 వార్డులకు కూడా ఎన్నికలు జరిగాయి

# పిఎం శ్రీ పథకంతో త్రిభాషా విధానాన్ని ఆమోదించలేదు : కనిమొళి


చెన్నై :పలనాడు జ్యోతి: గత కొన్నిరోజులుగా త్రిభాషా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇటీవల జరిగిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ డిఎంకె ఎంపీలు అనాగరికులు, అప్రజాస్వామికుల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అలాగే పిఎం శ్రీ పథకం విషయంలో తమిళనాడు అంగీకరించి ఆపై వెనక్కి తగ్గిందని ఆయన వ్యాఖ్యానించారు. దీనికి సంబంధించి తమిళనాడు సమ్మతించినట్లు గతేడాది మార్చి 15వ తేదీన లేఖను ధర్మేంద్ర విడుదల చేశారు. ధర్మేంద్ర లేఖపై బుధవారం డిఎంకె ఎంపి కనిమొళి స్పందించారు. పిఎం శ్రీ పథకానికి సంబంధించి తమిళనాడు ప్రభుత్వం లేఖను ఆమె ఎక్స్ పోస్టులో షేర్ చేశారు. ఈ లేఖలో జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి)లో భాగంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన పిఎం శ్రీ పథకం అమలుకు సంబంధించి తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ నేతృత్వంలోని కమిటీ సిఫార్సుల ఆధారంగా మాత్రమే అంగీకరిస్తుందని, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుల ఆధారంగా కాదని ఈ లేఖ స్పష్టంగా పేర్కొందని కనిమొళి తెలిపారు. త్రిభాషా విధానం, ఎన్ఇపిని పూర్తిగా అంగీకరించినట్లు మేము ఎక్కడా ఈ లేఖలో ప్రస్తావించలేదు. తమిళనాడుకి ఏది ఆమోదయోగ్యమో మేము దాన్నే అంగీకరిస్తాం.. ఈ విషయంలో ఎక్కువ కాదు..



తక్కువ కాదు. ధర్మేంద్ర ప్రధాన్ వాస్తవాలను వక్రీకరించడం ఆపండి అని ఆమె ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# ఎయిమ్స్ ఆసుపత్రి నుంచి ఉపరాష్ట్రపతి డిశ్చార్జ

న్యూఢిల్లీ :పలనాడు జ్యోతి: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ బుధవారం ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు ఢిల్లీ ఎయిమ్స్ వైద్య బృందం ప్రకటన విడుదల చేసింది. ఆసుపత్రిలో జాయిన్ అయిన తర్వాత వైద్యుల సంరక్షణలో ఆయన పూర్తిగా కోలుకున్నారని, అయితే మరికొన్ని రోజులు ఆయన తగినంత విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు ఈ ప్రకటన పేర్కొంది. కాగా, జగదీప్ ధన్కర్ గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ మార్చి 9వ తేదీన చికిత్స కోసం ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో చేరిన



సంగతి తెలిసిందే.

# షేక్ హసీనా ఆస్తులు సీజ్

బంగ్లాదేశ్ :పలనాడు జ్యోతి: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్లో ఆమెకున్న ఆస్తులతో పాటు, కుటుంబ సభ్యుల ఆస్తులను సీజ్ చేయాలని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. బంగ్లాదేశ్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ముదిరిన నిరసనల కారణంగా %ొ% గతేడాది ఆగస్టు 5 న షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసిన సంగతి విదితమే. రాజీనామా అనంతరం, ప్రస్తుతం ఆమె భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక సంఘం డిప్యూటీ డైరెక్టర్ మోనిరుల్ ఇస్లాం, హసీనా ఆస్తులను సీజ్ చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసుపై మంగళవారం మెట్రోపాలిటన్ సీనియర్ ప్రత్యేక న్యాయమూర్తి జాకీర్ హుస్సేన్ విచారణ నిర్వహించి, హసీనా ఆస్తులను సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం %ొ% హసీనా కుటుంబానికి చెందిన 'సుధాసదన్' భవనం సహా ఇతర ఆస్తులన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుంది. హసీనా భర్త, అణు శాస్త్రవేత్త ఎం.ఏ. వాజెద్ మియాకు 'సుధా మియా' అనే మరో పేరు ఉంది. అందుకే, ఆయన నివాసానికి 'సుధాసదన్' అనే పేరు పెట్టారు.

ప్రయాణ నిషేధం.. బ్యాంకు ఖాతాల జప్తు

హసీనా కుమారుడు సాజిబ్ వాజెద్ జారు, కుమార్తె సైమా వాజెద్ పుతుల్, సోదరి షేక్ రెహానా, ఆమె కుమార్తెలకు చెందిన ఆస్తులపై కూడా ప్రయాణ నిషేధం విధించారు. హసీనా, ఆమె కుటుంబ సభ్యుల 124 బ్యాంకు ఖాతాలను సీజ్ చేయాలని న్యాయస్థానం ఉత్తర్వులిచ్చింది. ఈ ఖాతాల్లో దాదాపు 600 కోట్ల బంగ్లాదేశ్ టాకా నిధులు ఉన్నట్టు తెలుస్తోంది.

# బీసీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మేఘులాదేవి



కొయ్యలగూడెం/మార్చి 12, (పలనాడు జ్యోతి ప్రతినిధి): కొయ్యలగూడెం లో బాలికల బీసీ హాస్టల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ. గంగిరెడ్ల మేఘులాదేవి తనిఖీలో భాగంగా బాలికలను మీకు అందించే ఆహారం ఎలా ఉంటుంది అని అడగగా మాకు 9 నెలలు నుండి మంచి ఆహారం ఇస్తున్నారని గతం కంటే మెరుగ్గా వున్నట్లు మేఘులాదేవి కి బాలికలు తెలియచేశారు దింతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు హాస్టల్ వార్డెన్ కుసుమ తో మాట్లాడుతూ. చాల దూరప్రాంతాలనుండి విద్యార్థినిలు వచ్చి వుంటున్నారు అని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండాచూసు కొనే బాధ్యత మీదేనని, ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తెలియ చేయాలని వార్డెన్ కు తెలిపారు. అనంతరం బాలికలతో ముచ్చటించి ఎంతమంది స్ట్రెంత్ అని అడగగా 48 మంది అని జవాబు ఇవ్వటం జరిగింది. మీ వార్డెన్ మిమ్మల్ని ఎలా చూసుకుంటున్నారని అడగగా బాలికల మా ఇంటివద్ద మా తల్లి ఎలా చూసు కొంటారో ఇక్కడ అలానే చూసు కొంటారని సమాధానం చెప్పారు ఎలాంటి సమస్య వచ్చిన నాకు తెలియచేయండి అని విద్యార్థినిలకు మేఘులాదేవి చెప్పటం జరిగింది.

# పలు కార్యక్రమాలలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి పలనాడు జ్యోతి కావలి :కావలి పట్టణంకి చెందిన టిడిపి సీనియర్ నేత,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు –మాజీ మున్సిపల్ కౌన్సిలర్ విజయలక్ష్మి కుమార్తె హరిప్రియ వివాహ కార్యక్రమం బుధవారం జలదంకి మండలం జమ్మలపాలెం కన్వెన్షన్ లో జరిగింది. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్,ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన..కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి .కావలి పట్టణంకి చెందిన రావుల రఘురాం సోదరుని కుమార్తె లక్ష్మీ ప్రసన్న వివాహం బుధవారం కావలి పట్టణ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానిక కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..కావలి పట్టణంకి చెందిన ముత్యాల మల్లికార్జున్ రెడ్డి– అరుణ రెడ్డి గార్ల కుమారుడు మనీష్ రెడ్డి వివాహం బుధవారం జలగంకి మండలం జమ్మలపాలెం ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు..కావలి రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయతీ రామచంద్రపురం గ్రామానికి చెందిన కావలి రూరల్ మండలం మాజీ టిడిపి అధ్యక్షులు కోసూరి వెంకటేశ్వర్లు తల్లి సుబ్బమ్మ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొనగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు, పమిడి రవికుమార్ చౌదరి, కల్లగుంట మధుబాబు నాయుడు,తిరివీధి ప్రసాద్, మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే నివాసంలో ఎంఎల్సి బీద రవిచంద్ర



కావలి పలనాడు జ్యోతి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని బుధవారం వారి నివాసంలో బీద రవిచంద్రను కలిసారు. ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంలో సహకరించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు.

# రోడ్లు, క్రీడా వికాసం, ఎన్టీఆర్ భరోసా, పై అసెంబ్లీలో గళం విప్పిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



కావలి పలనాడు జ్యోతి అమరావతిలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్, ఆత్మకూరు మరియు ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్లు క్రీడా వికాస కేంద్రం, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పై తమ వాణి వినిపించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో జీరో ఓవర్ లో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుండి సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉన్న మా ఉదయగిరి ప్రాంతానికి గత 40 సంవత్సరాలుగా సరైన రహదారి లేదని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలను కలుపుతూ జిల్లా కేంద్రానికి వెళ్లే ఉదయగిరి టు నందవరం, నెల్లూరు పాలెం, టు వింజమూరు, మరియు సంగం టు కలిగిరి రోడ్లను డబల్ రూట్ గా విస్తరించి వేయాలని, రోడ్డు రవాణా శాఖ మంత్రిని సభాపతి ద్వారా కోరారు. అదేవిధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అక్టోబర్ నుండి ఆన్లైన్ లాగిన్ ఉందని, అంతకుముందు పింఛన్లకు కూడా లాగిన్ వచ్చే విధంగా చూడాలని సభ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా వెనకబడిన సీతారాంపురం మండలంలో క్రీడాకారుల అభ్యున్నతి కోసం క్రీడా వికాస కేంద్రం మంజూరు చేయడం జరిగిందని. ఒక కోటి 60 లక్షల రూపాయలతో నిర్మించిన భవనాలు హైవే రోడ్డు విస్తీర్ణ లో కూల్చివేయటం జరిగిందని, అందుచేత మరో కోటి 80 లక్షలు మంజూరు చేయాలని సభాపతి ద్వారా మంత్రి వర్యులు కోరడం జరిగింది. ఎన్నడూ లేని విధంగా అసెంబ్లీ సమావేశాలలో ఉదయగిరి వాణి వినిపిస్తున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారిని మేధావుల సైతం అభినందిస్తున్నారు.

# కోవూరు పల్లిలో మిగిలిన ఆహారం బి ఎం ఆర్ యువసేన పంపిణీ



కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కోవూరు పల్లి గ్రామానికి చెందిన కైపు వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఈ మధ్యకాలంలో స్వర్గస్తులైనారు ఈరోజు వారి పెద్దకర్మ సందర్భంగా ఆహారం మిగిలినది మాకు తెలియజేసినారు మేము బి.ఎం.ఆర్ యువసేన అధ్యక్షులు సమీఉల్లా మరియు వారి మిత్ర బృందం అక్కడకు చేరుకొని ఆహారం సేకరించి ముంగమూరు ఆదరణ కేంద్రంలో సభ్యులకు హైవే మీద ఉన్న పేదలకు పంచడం జరిగినది బి ఎం ఆర్ యువసేన అధ్యక్షులు సమీవుల్లా మాట్లాడుతూ మండలంలో ఎక్కడ ఆహారం మిగిలిన వృధా కానివ్వకుండా తెలియజేస్తే మేము ఆహారాన్ని సేకరించి పేదలకు అనాధలకు అభాగ్యులకు పంచి పెడతామని తెలిపారు ఆహారం పంచిన కైపు వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడాలని ఆయన కోరుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు కోట జనార్దన్ రెడ్డి కి కైపు అనిల్ రెడ్డి కి ప్రవీణ్ రెడ్డి కి ధన్యవాదములు తెలుపుకుంటున్నాము ఇట్లు సమీవుల్లా భాష బి ఎమ్ ఆర్ యువసేన

# ఈ మట్టి ఎక్కడిది?



కొల్లిపర పలనాడు జ్యోతి :మండల కేంద్రమైన కొల్లిపర గ్రామంలో కొల్లిపర నుండి శివలూరు వెళ్ళు రహదారిలో ఎన్నో రోజుల నుంచి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి మట్టిని నిల్వ ఉంచి అమ్ముకోవడం జరుగుతున్నది, ఆ పరిసర ప్రాంతంలో ఉన్న ప్రజలు పలుమార్లు గ్రామపంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. అదే విధంగా గత కొన్ని రోజుల క్రితం హనుమాన్ పాలెం గుంటూరు రహదారి మధ్యలో వంతెన మరమ్మత్తుల కొరకు తీసిన మట్టి మాయమైపోవడం జరిగినది, ఆ మాయం అయిపోయిన మట్టి ఇదేనా అంటూ ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, అక్రమ దారుడు ప్రభుత్వ స్థలాలతో పాటు ఆ ప్రదేశంలో ఉన్న స్మశాన వాటికలను కూడా ఆక్రమించడం జరుగుతున్నది, ఇంత జరుగుతున్న కూడా ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తూ ఉండడం ఆశ్చర్యకరం, అధికారులు అక్రమ దారుల వద్ద నుండి రహస్య లబ్ధి పొందుతున్నారేమో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరుబాట

దత్తిరాజేరు :పలనాడు జ్యోతి: ప్రజా సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి రాబోయే రోజుల్లో పోరుబాట పడతామని సిపిఎం నాయకులు జి.శ్రీనివాస్, వి.లక్ష్మి తెలిపారు. ప్రజాచైతన్యయాత్రలో భాగంగా బుధవారం దత్తిరాజేరు మండలం మానాపురంలో పర్యటించారు. రైల్వే లైన్ బాధితులు సమస్యలు తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి డబ్బులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే బ్రిడ్జి పనులు చేపట్టాలని ఆందోళన చేసిన సందర్భంగా తహశీల్దార్ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని బాధితులు తెలిపారు. సిపిఎం నాయకులు స్పందిస్తూ ఈ సమస్య పరిష్కారానికి పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు.

# పదవ తరగతి చదివే విద్యార్థులకు బహుమతులు







తెనాలి ( పల్నాడు జ్యోతి ) మార్చ్ 12, ఈరోజు ఎన్ ఎస్ ఎస్ ఎం హై స్కూల్ హై తా నగర్ తెనాలి నందు. పదో తరగతి చదివే విద్యార్థులకు అట్టలు పెన్ను స్కేలు ఎగ్జామ్స్ సామాగ్రి మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కృష్ణవేణి గారి జ్ఞాపకార్థం నిడుబ్రోలు కృష్ణవేణి వాటర్ ప్లాంట్ వారి సహకారంతో మల్లె బోయిన తేజ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, తిరుమల శెట్టి ఉమాశంకర్, ట్రెజరరీ సింహాద్రి, ఈ సి మెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెనాలి అసిస్టెంట్ కమిషనర్, వి ఎం లక్ష్మీపతి, స్కూల్ హెచ్ ఎం రాజ్యలక్ష్మి, బెల్లంకొండ వెంకట్ పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి మెటీరియల్ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. హెచ్ఎం మాట్లాడుతూ మీరు కూడా ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు స్కూలుకు మంచి పేరు తీసుకువచ్చి తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ ఎదగాలని కొనియాడారు. వెంకట్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థి కృష్ణవేణి స్కూల్ నడపటంలో సర్వీస్ చేయటంలో తనకు సాటి మరెవ్వరూ లేరని చదువుకునే విద్యార్థులు అంటే తనకు ఎంతో ఇష్టమని కృష్ణవేణి ని గుర్తు చేసుకుని తన భర్త అయిన నాగరాజుని అభినందించారు. అలానే ఉమా శంకర్ మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని మా సంస్థ ద్వారా చేయుటకు ముందుకొచ్చిన నాగరాజు అన్నకి స్కూల్ డిపార్ట్మెంట్ కి ముఖ్యఅతిథిగా వచ్చిన లక్ష్మీపతికి మా టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పట్టుచీర గ్రామానికి త్రీఫేస్ కరెంట్ లైన్ ఏర్పాటు చేయాలి అని పిఓ కి వినతి పత్రం

## పెనుబల్లి సీతయ్య లక్ష్మీపురం పంచాయతీ మాజీ సర్పంచ్,, కణితి మధు. తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీసెల్ అధ్యక్షులు,

ఎటపాక మండలం పలనాడు జ్యోతి మార్చ్,12,లక్ష్మీపురం పంచాయతీ పరిధి గ్రామాలలో పలు ప్రజా సమస్యలు తెలియజేస్తూ,పట్టుచీర గ్రామంలో సుమారు 100 కుటుంబాలు వారు నివసిస్తున్నారని, భూమి ఉన్నప్పటికీ సరైన నీటి ఆధారం లేక పంటలు పండట్లేదని త్రీఫేస్ కరెంటు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు గతంలో స్కీం ద్వారా గన్నవరం కిష్టవరం మీదుగా త్రీఫేస్ కరెంటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారని కన్నాపురం వరకు త్రీఫేస్ కరెంటు అందించారని పట్టుచీర గ్రామం దాకా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి త్రీఫేస్ లైన్ వైరు లాగటం నిలిపివేశారనీ, తెలియజేశారు ,రైతులు



ఆర్థికంగా బలపడాలంటే త్రీఫేస్ కరెంట్ ఏర్పాటు చేయాలని గౌరవ ఐ టి డి ఏ పీవో గారికి వినతి పత్రం అందించారు తక్షణమే స్పందించి సంబంధిత విద్యుత్ అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి సమస్య పరిష్కరిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెల్లం సత్యనారాయణ, సోందె వెంకటేష్, తెల్లం రంగారావు, తదితరులు పాల్గొన్నారు

# కాకాణి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 12 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మంత్రివర్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, మహానేత వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి విచ్చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు కాకాణి శాసనసభ మండలి సభ్యులు మేరీగ మురళీధర్ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాజీ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



ఉదయగిరి నియోజక వర్గం ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తో పాటు, పెద్ద ఎత్తున పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ మండల కన్వీనర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# బహుజన రాజ్య సాధన కు ఎస్సీ ఎస్టీ బిసిలు బిఎస్పీ ని బలపర్చాలి....




పల్నాడుజ్యోతి : మార్చి 12(మణుగూరు)భద్రాద్రి కొత్తగూడెంజిల్లాబీ బహుజన రాజకీయ అధికార సాధనకు బహుజనులైన ఎస్సీ ఎస్టీ బిసి,మైనారిటీ ప్రజలు ఐక్యంగా పోరాడాలని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ ని ఎంచుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారుమణుగూరుపట్టణం లో పినపాక నియోజకవర్గ అధ్యక్షులు సత్యవరప్రసాద్ ఆద్వర్యంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గ సమీక్షాసమావేశంకార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు మణుగూరు వచ్చిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు వేల సంవత్సరాలు చదువుకు,సంపదకు,సామాజిక గౌరవానికి దూరంగా ఉన్నబహుజన, జన జాతులన్ని ఐక్యంగా పోరాడి రాజకీయ అధికారాన్ని సాదించి తమ బానిసత్వాన్ని తామేతొలగించుకోవాలని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ సరైన వేదిక అని దాన్ని బలపరచడానికి బిఎస్పీ లో చేరాలని పిలుపునిచ్చారు ఈ సంధర్భంగా పార్టీలో చేరిన పండా పరంజ్యోతి,కొర్సారవి లనుకండువాకప్పి చేర్చుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పీకా మల్లికార్జున్, జిల్లా ఇసి మెంబర్ పాక వెంకటేశ్వర్లు ,కొప్పెర మహేష్,పరాల గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# క్రోసూరు లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్.



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 12. మండల కేంద్రమైన క్రోసూరు శివారులోని చెరువు దగ్గర శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ,ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ నిర్వాహకులు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు స్వాగతం పలికి విగ్రహం దగ్గరకు తీసుకెళ్లి పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ నాయకులు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ఏపీఐఐసీ చైర్మన్




శ్రీసిటీ పలనాడు జ్యోతి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పనా సంస్థ ఏపీఐఐసీ చైర్మన్ ఎం.రామరాజు శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ డైరెక్టర్ ముకుంద రెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. రామరాజు ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం శ్రీసిటీ పరిసరాలలో పర్యటించి పారిశ్రామిక కార్యకలాపాలను వీక్షించారు. పెప్సికో పరిశ్రమను సందర్శించి ఉత్పత్తులను పరిశీలించారు. రామరాజు పర్యటనను తాము గౌరవప్రదంగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఏపీఐఐసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఇది మొట్టమొదటి శ్రీసిటీ సందర్శన కాగా, ఆయన పరిశీలనలు, సూచనలు తమకెంతో విలువైనదంటూ తన సందేశంలో పేర్కొన్నారు. ఏపీఐఐసీ చైర్మన్ తో పాటు ఏపీఐఐసి జోనల్ మేనేజర్ విజయ భరత్ రెడ్డి ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# కొల్లిపర మాయాబజార్ సెంటర్లో వైఎస్ఆర్సిపి 15 వ, ఆవిర్భవ దినోత్సవం



కొల్లిపర పలనాడు జ్యోతి కొల్లిపర మాయాబజార్ సెంటర్లో వైఎస్ఆర్సిపి 15 వ, ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు మాయాబజార్ సెంటర్లో గల వైఎస్ఆర్సిపి దిమ్మకు కొత్తగా రంగులు వేసి జెండా ఆవిష్కరణ కొల్లిపర సర్పంచ్ శ్రీమతి పిల్లి రాధిక గంగాధర్ చేశారు. మరియు కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమవరపు సంజీవరెడ్డి, జొన్నల శివారెడ్డి, జిల్లా కార్యదర్శి ఆరిమండ కృష్ణారెడ్డి, మంద్రు రాజు, బ్రహ్మారెడ్డి, గోపాలరెడ్డి, బత్తుల రవి, ఉన్నం నాని, నాలాది బుజ్జి, మరియు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి



రాజుపాలెం, పలనాడు జ్యోతి: మార్చి 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ విజయోత్సవ భారీ బహిరంగ సభకు సత్తెనపల్లి నియోజకవర్గ జన సైనికులు,వీర మహిళలు, కార్యకర్తలు భారీగా తరలి రావాలని రాజుపాలెం మండల జనసేన పార్టీ నాయకుడు, బీరవల్లిపాయ సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మీడియాతో మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో జరిగే జనసైనికులు సభ భారతదేశ చరిత్రలో ఒక చరిత్ర సృష్టించబోతుందని, జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత జనసైనికులు చేసుకునే గొప్ప పండుగ అని, ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు,జనసైనికులకు,వీర మహిళలకు,కార్యకర్తలకు జనసేన అధినేత ఒక దిశా నిర్దేశం చేయనున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ఒక గత వైసిపి ప్రభుత్వ అరాచకాలను ఎండగట్టి, సైకో ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ నుండి తరిమి కొట్టడానికి పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోని కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో సయోధ్య కుదిరించి, జగన్ ప్రభుత్వాన్ని ప్రజా ఆమోదంతో కూకటివేలతో పెకిలించి వేశారని, కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి నాంది పలికారన్నారు.గత పది ఏళ్లుగా జనసేన పార్టీ కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అహర్నిశలు కృషి చేశారని, దాని ఫలితమే 2024 సార్వత్రిక ఎన్నికలలో వంద స్ట్రైక్ రేటుతో పవన్ కళ్యాణ్ కృషి వల్ల దేశంలోని అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని కొనియాడారు.ఈ విజయోత్సవ సభకు రాష్ట్రం నలుమూలల నుండి అనేకమంది కుటుంబాల వారిగా తరలిరావాలని వచ్చి సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# సమగ్ర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చు జిల్లాకలెక్టర్- జితేష్ వి పాటిల్




పల్నాడుజ్యోతి : కొత్తగూడెం రామవరం రైతు వేదికలో బుధవారం రాజేంద్రనగర్ హైదరాబాద్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బృందంతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు సమగ్ర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చునని మునగసాగు, ఆయిల్ ఫామ్ ,ఔషధ మొక్కలు, పుట్టగొడుగుల పెంపకం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని అదనంగాఆదాయం సంపాదించవచ్చుననిఅన్నారు రైతులు సంబంధిత వ్యవసాయ అధికారుల సూచనలను పాటించాలని అన్నారు

# అధికారికంగా మొల్లమాంబ జయంతి ఉత్సవాలు



అమరావతి పలనాడు జ్యోతి అమరావతి ఆడపడుచు కవిత్రి శ్రీశ్రీశ్రీ మొల్లమాంబ జయంతి ఉత్సవాలు మార్చి 13న నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని టిడిపి శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ అన్నారు. రేపు గురువారం ఉదయం 9 గంటలకు శాలివాహన సోదర సోదరీమణులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మొల్లమాంబ జయంతి ఉత్సవాలలో ఘనంగా నిర్వహించాలని చంద్రశేఖర్ కోరారు.

# వర్గీకరణ జరిగే దాక నిరసన దీక్షలు ...

## దీక్ష శిబిరాన్ని ప్రారంభించిన న్యాయవాది పడిసిరి శ్రీనివాస్



పల్నాడుజ్యోతి: భద్రాచలం పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగపిలుపు మేరకు ఈరోజు భద్రాచలం మండల అంబేద్కర్ సెంటర్ లోఎస్సీ వర్గీకరణలో ఉన్న లోపాలనుసరిచేయాలనిఏబిసి కాదు ఏబిసిడి లుగా 4 గ్రూపులుగా విభజించాలని మంత్రివర్గంలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూఈ రోజు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణను ఏబిసిడిలుగా 4 గ్రూపులు విజించి చట్టబద్దత కల్పించే అంతటి వరకు ఎలాంటి ఉద్యోగ నియమకాలను నియమించోద్దని ఈరోజు భద్రాచలం అంబెద్కర్ సెంటర్ లో నిరాహార దీక్షలు ప్రారంభమైనవి ఈ యొక్క దీక్ష 2 వరోజు కొనసాగిస్తూ కార్యక్రమానికి బొక్కా వినేష్ మండలఅధ్యక్షుడుఅధ్యక్షత వహించారుపడిసిరి శ్రీనివాస్ ప్రముఖ న్యాయవాది మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ పూల మాలతో ప్రారంభించి దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిండు అసెంబ్లీ సాక్షిగా ఆగస్టు,1,2024న శాసనసభ సమావేశాలలో రాష్ట్రముఖ్యమంత్రివర్యులు గౌరవ రేవంత్ రెడ్డి ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చి ఉన్న ఉద్యోగాల భర్తీలో కూడా ఆర్డినెన్స్ తీసుకువచ్చి వర్గీకరణను అమలు చేస్తానని మాదిగ మరియు మాదిగ అనుబంధకులాలక ఇచ్చినమాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసినారు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధకుండాఉద్యోగనియమాకాలు చేపడితే మాదిగ మరియు మాదిగ ఉపకులాలవారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపినారు, ఒకవేళ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించకుండా ఉద్యోగాలు నియమకం చెపడితే రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పతనమే మాదిగల వంతంగా పనిచేయాలని ఈ సందర్భంగామాదిగప్రజానీకానికి పిలుపునిచ్చినారుఈ దీక్షను చిట్యాల వరదారాజులు అంజలి నిమ్మరసంతో విరమించారు ఈ యొక్క కార్యక్రమంలో (ఎంఎస్పి) జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సూర్యవని,మండల ఉపాధ్యక్షుడు కారుమంచి సతీష్ మాదిగ మహిళా మండలా ఉపాధ్యక్షురాలు తిప్పనపల్లి సమాత మాదిగ సీనియర్ నాయకులు బొక్కా రాంబాబు మాదిగ కనుకు శ్రీనివాస్ మాదిగ తోకల దుర్గప్రసద్ మాదిగ బొక్కా పున్నయ్య మాదిగ తిప్పనపల్లి సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ వారసత్వ కట్టడంగా లేపాక్షి, గండికోట, అమరావతి ని గుర్తించాలి ప్రత్యేక నిధులను విడుదల చేయాలి.

## అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలని భారత ప్రభుత్వ పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ ( డిజి) యదుబీర్ సింగ్ రావత్ కు విజ్ఞప్తి



అమరావతి పలనాడు జ్యోతి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డోసియర్ ను కేంద్ర ప్రభుత్వానికి త్వరగా పంపాలని డోసియర్ కమిటీ స్పీడ్ గా పనిచేసి (లేపాక్షిని గతంలో యునెస్కో తాత్కాలిక జాబితాలో చోటు దక్కిందనిడాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. జూలై 2025 జరగబోయే యునెస్కో వరల్డ్ హెరిటేజ్ కమిటీ ఫైనల్ జాబితాలోకి పంపాలంటే రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి త్వరగా డీటెయిల్ దోసియర్ ను కేంద్ర పురావస్తు శాఖ వరల్డ్ హెరిటేజ్ కు పంపాలని కేంద్ర పురావస్తు శాఖ డైరెక్టర్ జనరల్ యదుబీర్ సింగ్ రావత్ ఈ మేరకు తనను కలిసిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కు తెలిపారు. దిల్లీ లోని తిలకుమార్గ్ లో గల కేంద్ర ప్రభుత్వ భారత పురావస్తు శాఖ కార్యాలయంలో డీజీ యదుభిర్ సింగ్ రావత్ తో ఈరోజు సాయంత్రం 12 వ తారీఖున సమావేశం అయ్యారు ఆంధ్రప్రదేశ్ నుంచి డోసియర్ ను మాకు పంపలేదు అని వరల్డ్ హెరిటేజ్ అధికారులు, డీజీ తెలపడం జరిగింది దోసియర్ ని తొందరగా పంపిస్తే మేము యునెస్కో ఫైనల్ జాబితాలోకి పంపిస్తామని తెలపడం జరిగింది. శిల్పకళకు, వర్ణచిత్రాలకు నిలయమైన లేపాక్షి ని యునెస్కో ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు తీసుక రాలేక పోతే ఆంధ్రప్రదేశ్ చారిత్రకంగా పర్యాటకంగా వెనుకబడుతుందని అఖిల భారత పంచాయతీ పరిషద్ (ఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరా0జనేయులు అన్నారు.ఇప్పటి వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర0 లోని 129 పైగా చారిత్రక కట్టడా లలో ఒక్క దానికి కూడా యునెస్కో ఫైనల్ జాబితాలో చోటు దక్కకపోవడం పట్ల ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆలోచన చేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేశ్ లోని అపురూప చారిత్రక కట్టడాలు కు యునెస్కో లో చోటు లేక పోతే ఆంధ్రప్రదేశ్ పర్యటకంగా వెనుకబడి పోతుందని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. పర్యాటక శాఖ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష చేసి డోసియర్ కమిటీని వేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రతిపాదించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఈ సంవత్సరం కూడా జూలైలో జరగబోయే పోటీలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి యునెస్కో గుర్తించబోయే ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కదు అని అన్నారు.తాత్కాలిక జాబితాలో చోటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి అమరావతి, శాలిగుండం, గండికోట, శంకరం, ప్రతిపాదనలను గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపు మునిరెడ్డి పాల్గొన్నారు.

# అమరావతి వ్యవసాయ పరిశోధన స్థానంలో ఎం. ఏ ఆర్ ఐ సమస్త సిబ్బందికి జీవన ఎరువులపై అవగాహన సదస్సు




అమరావతి పలనాడు జ్యోతి సుస్థిర వ్యవసాయానికి నూతన ఆవిష్కరణలు అమరావతి పట్టణం లో ఉన్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన స్థానంలో సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతిగ పనిచేస్తున్న డాక్టర్ ఎం రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అదే సంస్థలో రీసెర్చ్ అసోసియేట్గ పని చేస్తున్న డాక్టర్ యత్తపు ప్రసాద్ రెడ్డిలు జీవన ఉత్పత్తుల పై పరిశోధన చేసి వాటి గురించి ప్రజల్లో అవగాహన తీసుక రావడంలో భాగంగా ఎంఏ ఆర్ఐ ఎన్జీవో సమస్త యాజమాన్యం అభ్యర్థన మేరకు వారి సిబ్బందికి జీవన ఉత్పత్తుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులోభాగంగా ప్రతి పంటలో చేపట్టవలసిన జీవన ఎరువుల యాజమాన్యం మరియు సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రవీంద్ర రెడ్డి వారికి వివరించారు. వ్యవసాయ వ్యర్థ పదార్థాలను కంపోస్టింగ్ పద్ధతి ద్వారా సహజ ఎరువులు తయారు చేసుకునే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. డాక్టర్ యత్తపు ప్రసాద్ రెడ్డి రీసెర్చ్ అసోసియేట్, ఎం ఏ ఆర్ ఐ సమస్త సిబ్బందికి జీవన ఎరువుల ఉత్పత్తి మరియు ప్రతి పంటలో మీకోరీజా వి ఏ ఎంప్రాముఖ్యత, జీవన ఎరువులు వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతు స్థాయిలో ట్రైకోడెర్మా పశువుల ఎరువులతో కలిపి అభివృద్ధి చేసుకునే విధానాన్ని ఆచరణాత్మకంగా చూపించారు. ఈ అవగాహన కార్యక్రమానికి మొత్తం 35 మంది సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయదారుల ప్రయోజనాల కోసం జీవన ఎరువులను అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో, వ్యవసాయ పరిశోధన స్థానం, అమరావతిలో పెద్ద ఎత్తున నాణ్యమైన జీవన ఎరువులను ఉత్పత్తి చేస్తోంది. మా బృందం యొక్క నిరంతర ప్రయత్నాల ఫలితంగా, మేము ఇప్పుడు మా సంస్థలో ఈ క్రింది ఉత్పత్తులను కలిగి ఉన్నాము.

# మంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి లోకేష్ డ్రామా ఆర్టిస్టులు



కావలి పలనాడు జ్యోతి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్న పోరుమామిళ్ల కాశీ నాయన క్షేత్రంను సందర్శించినారు ఈ ఆశ్రమంలో ఈ కూటమి ప్రభుత్వం వారు గోశాలను కళ్యాణ కట్టను వివిధ ఆశ్రమాలను కూల్చినందుకు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినారు అలాగే అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ని ఐటీ శాఖ మంత్రి లోకేష్ ని డ్రామా ఆర్టిస్టులుగా అభివర్ణించారు వీరికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రజలకు కాశీ నాయన క్షేత్ర అభిమానులకు సేవలు అందుకుంటున్న ప్రతి ఒక్కరికి ఇద్దరు తమదైన బాధ్యత తీసుకొని క్షమాపణలు చెప్పాల్సిందిగా తెలియజేశారు

# పిఎంఎవై ఇళ్ల నిర్మాణానికి అదనపు సాయం

విజయనగరం :పలనాడు జ్యోతి: ప్రధానమంత్రి ఆవాస్ యోజన –గ్రామీణ్, అర్బన్, పి.ఎం.జన్మన్ పథకాల కింద గతంలో మంజూరై నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ఇళ్లను పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సహాయాన్ని ప్రకటించిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేసిన మొత్తానికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం అదనపు సహాయాన్ని అందించి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతోందని చెప్పారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అదనపు ఆర్థిక సహాయం వల్ల బిసి, ఎస్‌సి, ఎస్‌టి, పివిటిజిలకు చెందిన 15,226 మంది ఇళ్ల లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 12,240 మంది బిసిలకు, 2,231 మంది ఎస్‌సిలకు ఒక్కో ఇంటికి రూ.50 వేల వంతున ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. 565 మంది షెడ్యూల్డు తెగల వారికి రూ.75 వేలు వంతున, 190 మంది ఆదిమతెగల వారికి పిఎం జన్మన్ కింద ఇళ్ల నిర్మాణానికి ఒక్కో ఇంటికి రూ.1 లక్ష వంతున ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. లబ్ధిదారులు తమకు మంజూరైన ఆర్థిక సహాయం వినియోగించుకొని ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలన్నారు.

ఎడిటర్ : రాయిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మార్గాని భరత్ - యువత పోరు ఆందోళనకు భారీ ర్యాలీగా తరలిన వైసిపి శ్రేణులు







రాజమహేంద్రవరం:జిల్లా పలనాడు జ్యోతి: మార్చ్:12, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా కూటమి ప్రభుత్వం అమలు చేయాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు విడుదల చేయకపోవడం, అమ్మఒడి పథకాన్ని మార్చడం వంటి చర్యలను ఆయన తప్పుబట్టారు. సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీలో 16 వేల పోస్టుల భర్తీపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ సిపి శ్రేణులు 'యువత పోరు' కార్యక్రమంలో పాల్గొన్నాయి. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఇచ్చిన హామీలు అమలు చేయాలని, లేదంటే 2029 ఎన్నికల్లో గుణపాఠం తప్పదని భరత్ హెచ్చరించారు. అబద్ధపు ప్రచారం, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకపోవడం దారుణమని ఆయన విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యువత పోరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వైసిపి కార్యాలయం నుంచి భరత్ రామ్ ఆధ్వర్యంలో కార్లు, బైక్ లతో భారీ ర్యాలీగా బొమ్మూరులోని కలెక్టరేట్ కి చేరారు. కలెక్టర్ కి వినపత్రం అందజేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భరత్ రామ్ ఆధ్వర్యంలో స్థానిక మార్గాని ఎస్టేట్ లోని వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, బిసి రాష్ట్ర నాయకుడు మార్గాని నాగేశ్వరరావు, వైసిపి నాయకులు అడపా శ్రీహరి, నక్కా శ్రీనగేష్, పోలు విజయలక్ష్మి, వాసంశెట్టి గంగాధరరావు, దాసి వెంకట్రావు, బిల్డర్ చిన్న, కానుబోయిన సాగర్, మార్తి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ తదితర కార్యక్రమాలు జరిగాయి. త్రేతాయుగంలో శ్రీరాముడికి కూడా అరణ్యవాసం తప్పలేదని, ప్రస్తుతం మనకు కూడా ఇది అరణ్యవాసమేనని భరత్ వ్యాఖ్యానించారు. ఈ వార్డులో, వైఎస్ఆర్ సిపి నేతలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా వైయస్ఆర్‌సీపీ ఆవిర్భావ వేడుకలు



కడియం:-పలనాడు జ్యోతి: వైయస్ఆర్‌సీపీ జెండా తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక.. అలుపెరగని పోరాటానికి చిహ్నంగా ఇచ్చిన మాటకి కట్టుబడే నిజాయితీకి నిలువుటద్దమని వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ధైర్యంతో 15 ఏళ్ల క్రితం ఊపిరి పోసుకున్న వైయస్ఆర్‌సీపీ..ఇప్పుడు కోట్లాది మంది పేద ప్రజలకి గుండె ధైర్యంగా మారిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, పార్టీ మండల అధ్యక్షులు సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. కడియం దేవి గుడి సెంటర్ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆధ్వర్యంలో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు స్వర్గీయ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం.. వైఎస్ఆర్ సీపీ జెండాను ఆవిష్కరించి పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తాడాల చక్రవర్తి,ఉట్టికూటి శైలజా, తిరుమలశెట్టి శ్రీను, ఈలి గోపాలం, సావిరెడ్డి సూరిబాబు ఆకుల సుబ్బు, నాగిరెడ్డి మోహన్,కొండపల్లి పట్టియ్య, అయినవిల్లి వెంకటేశ్వరరావు, ఆరెటి వెంకట్రావు, సర్కార్ భాష, గుత్తుల వాసు, మహి చర్ల శ్రీనివాస్, దాసరి నాగేంద్ర,దొడ్డా బుజ్జి ,చింతపర్తి రాంబాబు, తాతపూడి రాంబాబు, నరమామిడి గణేష్,పూడి బ్రహ్మం, చిలుకూరి రామకృష్ణ, నందం విజయ్, కడియం గణేష్, మంగు వరప్రసాద్, పున్నమరాజు వీర్రాజు, శిరంశెట్టి మూర్తి, కవల వెంకన్న,మలకల దొరబాబు,బత్తిన శ్రీధర్, కూమార్, తదితరులు పాల్గొన్నారు....

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ (ఎం ఎంల్) రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు



రాజమహేంద్రవరం: పలనాడు జ్యోతి: మార్చ్:12, సీతానగరం మండలం వంగలపూడి సింగవరం గ్రామానికి చెందిన సిద్దె సుబ్రహ్మణ్యం (58) అకాల మరణం చెందడంతో, ఈ విషయాన్ని తెలుసుకున్న సిపిఐ (ఎం ఎంల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతునికి నివాళులర్పించిన ఆయన, కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా మృతుని కుటుంబానికి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమీక్ష సమావేశం



రాజమహేంద్రవరం:.పలనాడు జ్యోతి: మార్చ్:12, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యక్షతన అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ సమీక్ష సమావేశం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగింది. సమీక్ష సమావేశంలో పార్టీని వివిధ స్థాయిలలో ఏ విధంగా బలపరిచి గ్రామ గ్రామానికి గడపగడపకి కాంగ్రెస్ పార్టీని చేరువ ఏ విధంగా చేయాలి ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా మళ్లీ ఏర్పాటు చేయాలి 2029 లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బలపరిచేటట్టు ప్రజల సహకారంతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా అధికారంలోకి తీసుకురావాలి అనే అంశాలపై చర్చించి అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. బిక్కవోలు, రంగంపేట బ్లాక్ 1 ప్రెసిడెంట్ గా కరి రామకృష్ణారెడ్డి , అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా కె.వి.రెడ్డి , వైస్ చైర్మన్ గా కోణాల రాజారెడ్డి అనపర్తి మండల క్రిస్టియన్ సెల్ ప్రెసిడెంట్ గా పి. జాన్ , కాంగ్రెస్ పార్టీ స్టేట్ క్రిస్టియన్ జనరల్ సెక్రటరీగా కె. వేగానందం , జిల్లా క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా వి. నతానియల్ , అనపర్తి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా గుండపు ఏసు బిక్కవోలు మండల క్రిస్టియన్ సెల్ చైర్మన్ గా జి. చెన్నయ్య లను ఎన్నుకోవడం జరిగింది అని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పీకే విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. సందర్భంగా అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దానిలో భాగంగా అనేక మందిని పెద్దవారిని మరి మరియు యూత్ ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పడం జరిగిందని రాబోయే రోజుల్లో అనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీని ఇంకా బలోపేతం చేసే దిశగా ఇప్పుడు ఎన్నుకోబడ్డ కమిటీలన్నీ ఇష్టపడి కష్టపడి పనిచేసి 2029 కి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మరియు దేశంలో అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని అనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పిలుపునిచ్చారు. బిక్కవోలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్రీ వెంకట సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి గారి నేతృత్వంలో కమిటీల్లో ఎన్నుకోబడ్డ ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త విశేషంగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీది బలోపేతం చేయాలని అన్నారు. సమీక్ష సమావేశంలో బిక్కవోలు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ కర్రీ వెంకట సత్యనారాయణ రెడ్డి, తేతల స్వరూప్ రెడ్డి, పడాల సాయి రెడ్డి, విజయరత్నం, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్డర్ బాబి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాక పుల్లారావు, కొవ్వూరు టౌన్ ప్రెసిడెంట్ బచ్చు బుజ్జిబాబు, యాల్ల అనిల్ కుమార్, కొండ కుమార్, తానంకి దొరబాబు, నందికోవల బుజ్జి, కె శార గ్రేస్, దంగేటి రాజేశ్వరి, కే వీరభద్ర రావు, రాయుడు హెప్సిబా, టేకి మోడీ ఎబిలైజర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

# ఛలో పిఠాపురం చిత్రాడ గ్రామంలో ఈ నెల 14వ తేదీన జరగబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ (ప్లీనరీ) నిర్వహణకు అవసరమైన ప్రణాళికతో జనసేన పార్టీ ముఖ్య నేతలతో ఆవిర్భావ దినోత్సవ వేడుకల యొక్క విధి విధానాలు







పాడేరు పలనాడు జ్యోతి: ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పత్రిక ప్రకటన: వివరాల్లోకి వెళితే ఈ సందర్భంగా డా!! వంపూరు గంగులయ్య గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గా!! శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆవిర్భావ సభ పార్లమెంట్ సమన్వయ కర్త సాంస్కృతిక విభాగం కమిటీ సభ్యులు గా ఇచ్చిన బాధ్యతను సక్రమంగా అమలు చేసే విధానంలో పట్టుదలగా నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు...నాకు ఇటువంటి బాధ్యతలు అప్పగించిన పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు... నిరంతరం జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి కృషి చేస్తానన్నారు... అలాగే జనసేన పార్టీ స్థాపన ఒక మహా శక్తి అని సామాన్యులకు న్యాయం కోసం రొమ్ము విరిచి నిలబడ్డ ఒకే ఒక్క పార్టీ జనసేన పార్టీ అని అన్నారు...పాడేరు నియోజకవర్గం నుండి జనసైనికులు, నాయకులు క్రమశిక్షణ తో కలిసి ఆవిర్భావ సభకు చేరుకోవాలని,అలాగే ఈ విజయోత్సవ ఆవిర్భావ సభ విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు... అలాగే మనం అందరం సమిష్టిగా జనసేన కుటుంబ సభ్యులు గా ఆవిర్భావ సభ జయప్రదం చేయవలసిన బాధ్యత మన మీద ఉందనే విషయం మరువకూడదని తెలిపారు... అందరం ఒక పండుగల చేసుకోని క్షేమంగా వచ్చి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని పిలుపునిచ్చారు... మన జననేత పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆవిర్భావ సభ ఆమోదించిన కమిటీ సభ్యులకు, వాలంటీర్లకు, పోలీస్ సిబ్బంది, అధికారులకు సహకరించవల సినదిగా కోరారు

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీలక్ష్మి ప్రభుత్వ బాలికల పర్యవేక్షణ గృహాన్ని సందర్శించుట



రాజమండ్రి జిల్లా:పలనాడు జ్యోతి: మార్చి 12. తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మి ప్రభుత్వ బాలికల పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు పర్యవేక్షణ గృహంలో ఉన్న బాలికలతో తో మరియు వారి కుటుంబ సభ్యుల తో మాట్లాడి వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా న్యాయవాదిని పొందడం వారి హక్కు అని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారికి అందిస్తున్న సేవల గురించి వివరించారు. వసతి గృహములో ఎటువంటి సమస్యలున్నా, ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. మోసపూరితమైన వ్యక్తుల ప్రలోభాలలో పడకుండా తెలివిగా వ్యవహరించాలని చెప్పారు. ఆలోచన లేకుండా చేసే పనుల వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని కార్యదర్శి శ్రీలక్ష్మి అన్నారు. బాలికలతో స్నేహపూర్వకంగా ఉండాలని, వారికి మంచి ఆహారాన్ని అందించడంతో పాటు వారికి ఎలాంటి వైద్య సహాయం అవసరమైన వెంటనే చర్యలు తీసుకోవాలని సిబ్బందితో చెప్పారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ . ఎన్. శ్రీ లక్ష్మి కోటిపల్లి బస్ స్టాండ్ సమీపంలో ఉన్న బి.సి.బాలికల సమీకృత సంక్షేమ వసతి గృహము నందు నల్సా వారి "బాల బాలికలకు స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2024చి, మంచి చెడు స్పర్శల గురించి మరియు "పోక్సో చట్టం, 2012" పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సందర్భంగా న్యాయమూర్తి శ్రీ లక్ష్మి విద్యార్థులకు సేవాధికార సంస్థల చట్టం, 1987" చట్టాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తోటి వారితో స్నేహపూర్వకంగా, సోదరభావంతో మెలగాలని, ఆకతాయి పనులకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని చెప్పారు. తమ పనుల వల్ల కానీ మాటల వల్ల కానీ ఎదుటి వారికి ఇబ్బంది కలిగించరాదని అలా చేసిన వారికి కఠిన పరిణామాలు ఎదురవుతాయని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. నల్సా వారి "బాల బాలికలకు స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి సంరక్షణ పథకం, 2024" ద్వారా పిల్లలకు అందిస్తున్న న్యాయ సేవల గురించి వివరిస్తూ పిల్లలకు ఎలాంటి సమస్యలున్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని చెప్పారు. బాల బాలికలు దేనికి భయపడకూడదని, తమ పట్ల అఘాయిత్యాలు జరకుండా అప్రమత్తంగా ఉండాలని, అన్యాయం జరిగితే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. మంచి చెడు స్పర్శలకు తేడాను తెలియజేస్తూ విద్యార్థులకు కొన్ని మెళకువలు పై అవగాహన కల్పించరు "పోక్సో చట్టం, 2012" గురించి వివరించారు.

# యూనివర్సిటీ పరీక్ష విభాగాన్ని పరిశీలించిన వీసీ



రాజానగరం:-పలనాడు జ్యోతి:ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని యూజీ, పీజీ పరీక్షల విభాగాలను వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్లు మంజూరు వంటి విషయాలలో పరీక్ష విభాగ సిబ్బంది ఎంతో నిబద్ధతతో పని చేయాలని అన్నారు. పరీక్ష విభాగం నుండి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పని చేయాలని, ఏమైనా సమస్యలు తలెత్తితే కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. డీన్ అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కార్యలయంలో పరీక్ష విభాగ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరీక్ష నిర్వహణ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణను ఆటోమేషన్ విధానంలోకి తీసుకువెళ్ళడంపై ఆరా తీశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఎక్కువ అనుబంధ కళాశాలలు ఉన్నాయని, పరీక్ష నిర్వహణ ఎంతో కష్టతరమైనదని అన్నారు. పరీక్ష విభాగ అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేస్తే సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య డి కళ్యాణి, పరీక్షా విభాగంలోని కాన్ఫిడెన్షియల్ సెక్షన్ స్పెషల్ ఆఫీసర్ డా. కె. దీప్తి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డా.బి.విజయకుమారి, సిస్టమ్ మేనేజర్ వి.ఎ.ఎం.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై 64 సిసి కెమేరాలు



విజయనగరంకోట:పలనాడు జ్యోతి:రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, కారణాలను గుర్తించేందుకు జాతీయ రహదారిపై 64 సిసి కెమేరాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. హిట్ అండ్ రన్ జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జరిగింది.విజయనగరం డివిజన్‌లో గుర్తుతెలియని వాహనాలు ఢకొని మృతి చెందిన, క్షతగాత్రులుగా మారిన మొత్తం 10కేసులపై సమగ్రంగా చర్చించి ఆమోదించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హిట్ అండ్ రన్‌కు సంబంధించిన కేసులు ఏవీ పెండింగ్లో లేకుండా వెంటవెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 34 కిలోమీటర్ల మేర ఉన్న 16వ జాతీయ రహదారిపై 64 సిసి కెమేరాలను ఏర్పాటు చేసేందుకు రూ.5లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లు, నేరాలు జరిగే చోట్లను దశలవారీగా అన్నిచోట్లసిసి కెమేరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనికోసం సమగ్ర సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఎఎస్‌పి సౌమ్యలత,ఇన్‌ఛార్జి జెసిఎస్.శ్రీనివాసమూర్తి, డిటిఒ మణికుమార్, డిఎంఅండ్‌హెచ్ఒ జీవనరాణి, ఆర్‌డిఒలు, డిఎస్‌పిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పిఠాపురం చిత్రాడ లో జరగబోయే ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

## పెద్దకూరపాడు నియోజకవర్గం లీగల్ సెల్ సీనియర్ నాయకులు బయ్యవరపు నరసింహారావు



క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 12 పెద్దకూరపాడు నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు 14వ తారీకు జరగబోయే 12వ ఆవిర్భావ దినోత్సవ సభను ఒక పండగలా జరుపుకోవాలని నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు పెదకూరపాడు జనసేన పార్టీ లీగల్ సెల్ బయ్యవరపు నరసింహారావు అన్నారు.క్రోసూరు లోని విలేకరులతో మాట్లాడుతూ అలాగే అందరూ కలిసి వెళ్లాలని అలాగే పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో కష్టాలు పడడం జరిగింది.అలాంటిది కూటమి ప్రభుత్వా%శీ% ఏర్పడడానికి ముఖ్య కారకుడైన పవన్ కళ్యాణ్ ఒక గొప్ప నాయకుడని ఆయన అడుగుజాడల్లో ఆంధ్రప్రదేశ్ జనసైనికులు జనసేన కార్యకర్తలు అందరు కూడా ఎప్పుడు నడవాలని అలాగే నేను వింటే ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన నిర్ణయం అని ప్రజలు అనుకునే విధంగా రాజకీయం చేయడం జరిగింది .అలాంటి పార్టీ ఆవిర్భావ దినోత్సవం మనం ఒక పండగ లాగా జరుపుకోవాలని అందరము కలిసి జాగ్రత్తగా వెళ్లి రావాలని పెద్దకూరపాడు నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు బయ్యవరపు నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల శివ శ్రీకాంత్ కాంతయ్య మనవడు రాము, అంజి పాల్గొన్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందాం .. హెడ్ పోస్ట్ ఆఫీసర్ రాజు







భీమవరం:పలనాడు జ్యోతి: ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకుందామని భీమవరం హెడ్ పోస్ట్ ఆఫీసర్ ఏరాజు,మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరం పురపాలక సంఘం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం పోస్టల్ శాఖ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో పూర్తిగా అవగాహన కల్పిస్తున్నామని, గుడ్డ సంచులనే వినియోగించాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంపై ఉద్యమించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని, వాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పోస్టల్ సత్యనారాయణ, లెనిన్ బాబు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మొర్జంపాడు లో శరవేగంగా సాగుతున్న చెత్త సేకరణ కార్యక్రమం. కార్యదర్శి ప్రసాద్





మాచవరం పలనాడు జ్యోతి: మాచవరం మండలం మొర్జంపాడు గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం శరవేగంగా కొనసాగుతుంది మొర్జం పడే కాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా తెల్లవారుజాము నుండి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు మొర్జంపాడు సచివాలయం కార్యదర్శి ప్రసాద్ ఆధ్వర్యంలో దగ్గరుండి ప్రతి ఇంటి నుండి తడి మరియు పొడి చెత్తను సేకరిస్తున్నారు పారిశుధ్య కార్మికులకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన సందర్భంగా కోరారు అలాగే గ్రామాల్లో నిర్వహిస్తున్న పి 4 సర్వే కార్యక్రమం కూడా సహకరించాలని కార్యదర్శి ప్రసాద్ సూచించారు అలాగే ప్లాస్టిక్ వాడకంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు ప్లాస్టిక్ వాడటం ఎన్నో ఇబ్బందులు ఉంటాయని ప్రజలు గమనించాలన్నారు ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కార్యదర్శి ప్రసాద్ సూచించారు అలాగే మొర్జంపాడు గ్రామంలో నిర్వహిస్తున్న పీ 4 సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో వెంగళరావు పరిశీలించారు

# పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కలిగి ఉండాలి. ఏడి శ్రీకృష్ణదేవరాయలు






మాచవరం పలనాడు జ్యోతి:. పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని పిడుగురాళ్ల వ్యవసాయ ఏడి శ్రీకృష్ణదేవరాయలు అన్నారు మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం చెన్నాయి పాలెం గ్రామ రైతు సేవా కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏడి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వేసవిలో రైతులు లోతు దుక్కులు చేసుకొని ఉంచుకోవాలని అవకాశం ఉన్న పొలంలో వ్యవసాయ శాఖ వారి తరఫున 50 శాతం రాయితీతో ఇచ్చేటువంటి పచ్చి రొట్టె పంటలను వేసుకున్నట్లయితే భూమి సారం పెరుగుతుందన్నారు. మండల వ్యవసాయ అధికారి రామమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇంకా మండలంలో నమోదు చేయించుకుని రైతులు ఉంటే త్వరగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని దీని ద్వారా మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారన్నారు అలాగే పి 4 సర్వే చేసినప్పుడు వారికి సహకరించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎం గోపి సిహెచ్ వంశీ పంచాయతి కార్యదర్శి నాగమల్లేశ్వరరావు విఆర్ఓ అఖిల్ గ్రామ రైతులు పాల్గొన్నారు

# పొలం పిలుస్తుంది...







బెల్లంకొండ.పలనాడు జ్యోతి: బెల్లంకొండ మండలం కందిపాడు, బెల్లంకొండ గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రబీ వరి, మినుము పంటను వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య పరిశీలించడమైనది. వరి పంట లో ఆకుచుట్టు పురుగు మరియు మొవ్వ లేదా కాండం తొలుసు పురుగు ఆశించి నది నివారణకు గాను కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున సాయంత్రం వేళ పిచికారి చేసుకోవాలని సూచించడం అయినది.మినుములో బూడిద తెగులు ఆశించినది నివారణకు గాను కేరతేన్ 1 మి లీ లీటర్ నీటికి చొప్పున లేదా నీటిలో కరిగే గంధకం 2.5 గ్రాములు లీటర్ నీటికి చొప్పున పైరు తడిచేలా పిచికారి చేయాలని సూచించడం అయినది.కంది కనీస మద్దతు ధరకు అమ్ముకొదలసిన రైతు సోదరులు గ్రామరైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలని, తేమ 12 శాతం వరకు అనుమతించ బడును కావున తేమ శాతం రైతు సేవా కేంద్రాల్లో పరీక్ష చేయించుకోవాలని తెలపడం అయినది. రైతు విశిష్ట సంఖ్య కొరకు నమోదు పై జరిగిన అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ భూమికలిగిన ప్రతి రైతు వారి విశిష్ట సంఖ్య కొరకు పట్టాదారు పాసుబుక్ / 1బి, ఆధార్, ఆధార్ కు అనుసంధానం అయిన మొబైల్ నంబర్, మొబైల్ తో గ్రామం లోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని వ్యవసాయ అధికారి తెలపడం జరిగినది.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె.ప్రసాదరావు బహుళ ప్రయోజన విస్తరణాధికారి వై. శ్యామ్ ప్రకాష్ ఆయా గ్రామ రైతులు పాలుగోన్నారు - వ్యవసాయ అధికారి బెల్లంకొండ (11/03/2025)

# ఉపాధి హామీ పనులకు దక్కని ఆమోదం



మాచర్ల :పలనాడు జ్యోతి: పనులకు బడ్జెట్ ఆమోదం లేని కారణంగా ఉపాధి హామీ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. మండల పరిధిలో 15 గ్రామ పంచాయితీ గ్రామాలుకుగాను 10 గ్రామాల్లోనే అంతంత మాత్రంగా పనులు జరుగుతున్నాయి. మండలంలో 12,606 జాబ్ కార్డులు ఉండగా తొమ్మిది వేల మంది క్రియాశీలక కూలీలు ఉన్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసిలే అధికం. వీరిలో రోజుకు 400 మందికి మాత్రమే పనులు కల్పిస్తున్నారు. వ్యవసాయంలో యంత్రాల వినియోగం, పొలాలన్నీ సాగవ్వకపోవడం తదితర కారణాలతో కూలీ పనులు తగ్గాయి. ఈ నేపథ్యంలో కూలీలకు పనులు చూపించి, జీవనోపాధి కల్పించడం ద్వారా ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతలను పెంపొందించే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. కొలతల ప్రకారం పని చేసిన వారికి రోజుకు రూ.300 చొప్పున 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

అయితే మండలంలోని కూలీలకు వందరోజుల పనిదినాలు గాను సరాసరి 40 పనిదినాలు, రోజుకు రూ.277 మాత్రమే కూలి దక్కుతోంది.

# నూటికి నూరు శాతం ఇంటి పన్ను వసూళ్లు చేపట్టాలి. ఈవోపీఆర్డి వెంగళరావు

## పి 4 సర్వే శరవేగంగా కొనసాగుతుంది




మాచవరం పలనాడు జ్యోతి: మాచవరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి పనులు నూటికి నూరు శాతం వసూలు చేయాలని ఈవోపీ ఆర్ డి వెంగళరావుసూచించారు. మంగళవారం మాచవరం గ్రామంలో ఇంటి పన్ను వసూలు చేస్తున్న అధికారుల తీరును పర్యవేక్షించారు ఇంటి పన్ను కట్టడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి తో పాటు సొంత ఇంటి వారికి స్వేచ్ఛ ఉంటుందన్నారు ప్రతి ఒక్కరు మార్చి నెల కల్లా ఇంటి పన్ను కట్టుకోవాలని ఆయన సూచించారు అలాగే గ్రామాల్లో నిర్వహిస్తున్న పి 4 సర్వే కార్యక్రమం శరవేగంగా కొనసాగుతుందని ఎంపీడీవో వెంగళరావు అన్నారు మీ ఇంటికి వద్దకు వచ్చే మా సిబ్బందికి సహకరించి పూర్తి సమాచారం అందజేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాచవరం సచివాలయం కార్యదర్శి కోటేశ్వరరావు బిల్లు కలెక్టర్ షేక్ సైదా సిబ్బంది పాల్గొన్నారు

# నేడు మాచవరంలో మండల సర్వసభ్య సమావేశం



మాచవరం పలనాడు జ్యోతి: మాచవరం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో వెంగళరావు మంగళవారం తెలిపారు. ఎంపీపీ దారం అమ్ములమ్మ అధ్యక్షతన జరిగాయి ఈ సమావేశానికి జడ్పిటిసి శివ యాదవ్ తో పాటు మండల కో ఆప్షన్ సభ్యులు మరియు ఎంపీటీసీలు ఆయా గ్రామాల సర్పంచులు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు అలాగే అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరై పూర్తి రికార్డులు తీసుకురావాలన్నారు రానున్న వేసవికాలంలో గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి త్రాగునీటి సమస్యలపై ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు ఉదయం 10:30 కు ఈ సర్వసభ్య సమావేశం ప్రారంభమవుతుందన్నారు

# ఈనెల 16న గామాలపాడు లో విశ్వ ధర్మ పరిరక్షణ సాధు పరివార్ ఆధ్వర్యంలో సమావేశం. శివ స్వామి



దాచేపల్లి పలనాడు జ్యోతి: విశ్వ ధర్మ పరిరక్షణ వేదిక మరియు సాధు పరివార్ సంయుక్త ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాల పాడు గ్రామంలో కొలువై ఉన్న పార్వతి దేవి సమేత చెన్న మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో ఈనెల 16వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు ధర్మ పరిరక్షణ వేదిక అధ్యక్షులు శివస్వామి మంగళవారం తెలిపారు.ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ సమావేశం కొనసాగుతుం దన్నారు

# మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి.




భీమవరం పలనాడు జ్యోతి:. అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ వర్కర్స్ సమస్యలను పరిష్కారించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎ.పి.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడకు మంగళవారం మున్సిపల్ కార్మికులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంబించిన చెల్లబోయిన, కిలారి మల్లేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల వేతనాల చెల్లింపులు మున్సిపల్ శాఖ నుండే చెల్లించాలని, ఉద్యోగులకు, కార్మికులకు సాంఘిక భద్రత కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల వేతనాల పెరుగుదలపై గత సమ్మెలో నాటి ప్రభుత్వ అంగీకరించిన ఒప్పందాన్ని తక్షణం అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ ప్రాంతాల్లో సిబ్బంది పెరిగిన కారణంగా పారిశుధ్య కార్మికులపై పని భారం పెరిగిందని, పెరిగిన జనాభా ప్రాతిపదికన సిబ్బందిని రిక్రూట్ చేయాలని వారు కోరారు. విది నిర్వహణలో మరణించిన, పదవీ విరమణ చేసిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను నియమించాలని, కాంట్రాక్ట్ ఇంజనీరింగ్ సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. పాఠశాల స్వీపర్లలకు జీతాలు పెంచాలని, వారి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐసిటియు నాయకులు కె.మహంకాళి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నీలాపు చిత్తరంజన్, కె.యోహాను, నీలాపు శ్రీను, దుర్గారావు, పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# 24, 25 తేదీల్లో బ్యాంకుల సమ్మెను జయప్రదం చేయండి



గుంటూరు :నమస్తే పల్నాడు ప్రతినిధి మార్చ్ 11. యునైటెడ్ ఫోరమ్ అఫ్ బ్యాంకు యూనియన్స్ పిలుపు మేరకు ఈనెల 24, 25 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ స్థానిక నగరంపాలెంలోని ఎస్‌బిఐ కార్యాలయం ఎదుట, జెకెసి కాలేజి రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీసు వద్ద ఇండియన్ బ్యాంక్, కెనరా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. ఎస్‌బిఐవద్ద జరిగిన కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పిల్లి కిషోర్,బాబా సయ్యద్ బాషా, మురళీకృష్ణ, సునీత, రంగసాయి, రాంబాబు, సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాళీలు భర్తీ చేయాలని, ఐదు రోజుల పనివిధానం అమలు చేయాలని, తాత్కాలిక సబ్‌స్టాఫ్‌ను పర్మినెంట్ చేయాలని, ఇతర పెండింగ్ సమస్యలపై జరిగే సమ్మెలో ప్రతి బ్యాంకు ఉద్యోగి పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా బ్యాంకుల సమ్మెకు సహకరించాలని కోరారు. ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీసు వద్ద ఇండియన్ బ్యాంక్ వద్ద నిరసనలో ఏపీటీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోమటి రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉన్న దాదాపుగా రెండు లక్షల ఖాళీలను వెంటనే భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి కోరారు. ఐబోక్ ప్రెసిడెంట్ మూర్తి మాట్లాడుతూ ఎన్‌పిఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహిళా విభాగ కన్వీనర్లు సౌమ్య, మంజీరా, హరిత, సౌమ్య దీప్తి పాల్గొన్నారు.

# డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలో యువత ఫీజు పోరు విజయవంతం





సింగరాయకొండ(పలనాడు జ్యోతి) మార్చి 12. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో యువత ఫీజు పోరు చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల తో కలిసి మార్చి 12వ తేదీన రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు ఆయన పిలుపుమేరకు ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తో కలిసి బుధవారం నాడు భారీ స్థాయిలో చలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వేలాది మందితో యువత ఫీజు ఊరు కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమం డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో విజయవంతం కావడంతో కార్యక్రమాలు నాయకులు అభిమానులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు ఆయన వెంట ప్రకాశం జిల్లా ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అదేవిధంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్శి శాసనసభ్యుడు భూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏది ఏమైనప్పటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన యువత ఫీజు పోరు కార్యక్రమం కొండపి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో భారీ స్థాయిలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పట్ల డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేకముగా హర్షం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో యువత ఫీజు పరి కార్యక్రమం కొండపి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో తరలి వెళ్లారు ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రత్యేకంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ పట్ల అన్ని వర్గాల ప్రజలతోపాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యక్షముగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
గురువారం.13.03.2025

# సంపాదకీయం

## ప్రజారోగ్యానికి ముప్పు

రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతున్న వైద్య కళాశాలలకు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి) నమూనాను వర్తింపజేసే టిడిపి కూటమి ప్రభుత్వ నిర్ణయం ఇప్పటికే మిణుకు మిణుకుమంటున్న ప్రజారోగ్యాన్ని మరింత చీకటిమయం చేస్తుంది. వైద్య విద్యను మరింతగా ప్రైవేటీకరిస్తుంది. ప్రభుత్వ ప్రతిపాదిత 'పిపిపి' మోడల్ ప్రైవేటు, కార్పొరేట్ల లాభాలకు బాగా ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంవత్సరాల్లో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయాలని గత వైసిపి ప్రభుత్వం తలచింది. కొత్తగా నెలకొల్పుతోయే కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టగా, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి తీవ్రంగా వ్యతిరేకించింది. తాము అధికారంలోకొస్తే సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ప్రజలు నిజమే కాబోసు అని నమ్మారు. అధికారంలోకొచ్చాక పి-3 అనడం ప్రజలకు ఇచ్చిన హామీని తుంగలో తొక్కడమే. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయడమే. సెల్ఫ్‌ఫైనాన్స్ అని వైసిపి సర్కారు వైద్య విద్యార్థుల భవిష్యత్తును పెనం మీదికి నెట్టగా కూటమి ప్రభుత్వం ఏకంగా పొయ్యిలోకి తోసినట్లయింది.

రాష్ట్ర విభజన తర్వాత వైద్య విద్యలోకానీ, వైద్య మౌలిక సదుపాయాల్లోకానీ ఎ.పి. పరిస్థితి తెలంగాణతో పోల్చితే వెనకబాటులో ఉంది. విభజనతో నష్టపోయిన రాష్ట్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య విద్య, సౌకర్యాలు పెరగాలి. నవ్యాంధ్రలో పాలన చేసిన వైసిపి, టిడిపి ఆలోచన ఆ దిశలో లేదు. రాష్ట్రంలో ఆరు వేల వరకు ఎంబిబిఎస్ సీట్లుండగా సగం ప్రైవేటులోనివే. మొత్తం 36 మెడికల్ కాలేజీలు ఉండగా సగం ప్రైవేటువే. స్థానికంగా ప్రైవేటు మెడికల్ కాలేజీలో చదవాలంటే లక్షలు కుమ్మరించాలి. ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ శూన్యం. రాజకీయ నాయకులు, పలుకుబడి కలిగిన మోతుబరుల చేతుల్లో ప్రైవేటు మెడికల్ కాలేజీలున్న నేపథ్యంలో ఫీజులపై ప్రభుత్వ నియంత్రణ ఆశించడం శుద్ధ దండగ. అన్నేసి లక్షలతో ప్రైవేటు కాలేజీల్లో సీట్లు కొనలేక వైద్య విద్యపై ఆసక్తి ఉన్న ఔత్సాహిక యువత తమ ఆలోచనను విరమించుకుంటున్నారు. మరికొంత మంది తక్కువ ఖర్చులో మెడిసిన్ చేసేందుకు చైనా, ఫిలిప్పైన్స్, ఉక్రెయిన్ తదితర దేశాలకు వలస పోతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో నెలకొల్పుతారని విద్యార్థులు ఎంతో ఆశ పడ్డారు. పి-3 మోడల్ అని ప్రభుత్వం వారి ఆశలను అడియాశలు చేసింది.

కూటమి సర్కార్ ప్రకటించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' నినాదం ఐశ్వర్య, ఆరోగ్య, ఆనంద రాష్ట్రాన్ని నిర్మించడం. ప్రజలందరూ ఆరోగ్యవంతులు కావాలంటే ఆ రంగానికి బడ్జెట్‌లో అందుకు తగిన విధంగా నిధులు కేటాయించాలి. జిడిపిలో కనీసం 2.5 శాతం ప్రజారోగ్యానికి ప్రభుత్వాలు ఖర్చు చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఆరోగ్యాంధ్ర చేస్తామంటున్న కూటమి సర్కారు తన బడ్జెట్‌లో ఆరు శాతం ఇవ్వడం కనాకష్టమైపోయింది. చివరికి ఎంత ఖర్చు చేస్తారో తెలీదు. ఆస్పత్రుల్లో మందుల్లేవని అధికార సభ్యులే అసెంబ్లీలో గోల చేశారు. 108, 104 సేవలు, ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవ అరకొరే. డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు వేలాదిగా ఉన్నాయని స్వయాన మంత్రి శాసనసభకు సెలవిచ్చారు. డాక్టర్ పోస్టులకు ఎన్నిసార్లు నోటిఫికేషన్లు ఇచ్చినా రాకపోవడానికి కారణం లక్షలు పోసి ప్రైవేటు కాలేజీల్లో చదివిన వారికి సంపాదన, కెరీర్ పరమావధిగా దేశీయ కార్పొరేట్ ఆస్పత్రులు, విదేశాల బాట పట్టడమే. ప్రతి వెయ్యి మందికీ ఒక క్వాలిఫైడ్ డాక్టర్ ఉండాలని డబ్ల్యుహెచ్ఒ నిర్దేశించింది. తామొచ్చాక ఆ టార్గెట్‌ను దాటేశామంటోంది మోడీ ప్రభుత్వం. నగరాలు, పట్టణాల్లో ఆ నిష్పత్తిలో వైద్యులుండవచ్చునేమో కానీ గ్రామీణ ప్రాంతాల్లో, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు చాలా చాలా అధమ స్థాయిలో ఉన్నాయనడానికి ఏజెన్సీలో తరచు కనిపించే డోలీ మోతలే నిదర్శనం. ఆరోగ్యం ప్రజల హక్కు. అది సాకారం కావాలంటే ప్రభుత్వ రంగంలో వైద్య సదుపాయాలు పరిపుష్టం కావాలి. ప్రభుత్వ రంగంలోనే వైద్య కాలేజీలు, ఆస్పత్రులు కొనసాగాలి. పి-3, పి-4 నమూనాలు మితిమీరిన చార్జీలు మోది ప్రజల మూలగ పీలుస్తాయి.

## ఒంగోలు పట్టణంలో యువత ఫీజు పోరు విజయవంతం




సింగరాయకొండ(పలనాడు జ్యోతి) మార్చి 12. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలో యువత ఫీజు పోరు చలో కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అలాగే విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల తో కలిసి మార్చి 12వ తేదీన రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తలు వివిధ హెూదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు ఆయన పిలుపుమేరకు ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొండపి నియోజకవర్గం పరిధిలోని ఆరు మండలాల్లో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తో కలిసి బుధవారం నాడు భారీ స్థాయిలో చలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వేలాది మందితో యువత ఫీజు ఊరు కార్యక్రమానికి తరలి వెళ్లారు ఈ కార్యక్రమం డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో విజయవంతం కావడంతో కార్యక్రమాలు నాయకులు అభిమానులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు ఆయన వెంట ప్రకాశం జిల్లా ఒంగోలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అదేవిధంగా జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దర్శి శాసనసభ్యుడు భూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏది ఏమైనప్పటికీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన యువత ఫీజు పోరు కార్యక్రమం కొండపి నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో భారీ స్థాయిలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పట్ల డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రత్యేకముగా హర్షం వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనప్పటికీ డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో యువత ఫీజు పరి కార్యక్రమం కొండపి నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో తరలి వెళ్లారు ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో ప్రత్యేకంగా డాక్టర్ ఆదిమూలపు సురేష్ పట్ల అన్ని వర్గాల ప్రజలతోపాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రత్యక్షముగా హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మనసులో మాట

## పాటలు రాయాలన్నదే ఆశయం!



ఆమె తెలుగు చదువుతుంది... గుండ్రటి అక్షరాలు రాస్తుంది. అయితే ఏంటీ... అంటారా? ఆమె తెలుగమ్మాయి కాదు. అమెరికన్. పేరు బ్రీ. తెలుగు భాషను అభ్యసించే విధానం చూస్తే తెలుగు పండితులకు కూడా అబ్బురం అనిపిస్తుంది. వ్యాకరణం మీద ఇపుడిప్పుడే పట్టు సంపాదిస్తోంది. తెంగ్లీషు అంటే కోప్పడే 'బ్రీ'కి భాష ఎంత ఇష్టమంటే.. తన స్మార్ట్‌ఫోన్‌లో తన అమ్మ పేరును 'అమ్మ' అని సేవ్ చేసుకుంది. ఇటీవలే హైదరాబాద్‌కి వచ్చిన బ్రీని 'నవ్య' పలకరించింది. భారతదేశానికి మొదటిసారి రావటమిదే. మాది అమెరికాలోని ఇండియానా రాష్ట్రం. కేవలం తెలుగు ప్రజల మధ్య కొన్నాళ్లు ఉండాలనే హైదరాబాద్‌కు వచ్చా. మొన్నీ మధ్య పుస్తకావిష్కరణ సభతో పాటు రవీంద్రభారతికి వెళ్లా. నవచేతన బుక్ హౌస్‌కు వెళ్లి అక్కడ అక్బర్ బీర్బల్, పరమానంద శిష్యుల కథలు పుస్తకాలు కొన్నా. ఇక్కడికి వచ్చాక ధైర్యంగా తెలుగు మాట్లాడుతున్నా. భాష గురించి చాలా విషయాలు తెలుసుకుంటున్నా.

అలా తెలుగుభాష పరిచయం.. అమీర్‌ఖాన్ 'దంగల్' సినిమా 2018లో చూశా. ఆ తర్వాత ఇండియన్ లాంగ్వేజ్ సినిమాల నోటిఫికేషన్స్ చాలా వచ్చాయి. అలా ప్రథమంగా 'రాజా ది గ్రేట్' తెలుగు చిత్రాన్ని చూశా. ఎందుకో తెలీదుకానీ.. హిందీ భాష కంటే తెలుగు భాష నా మనసుకు నచ్చింది. తెలుగు భాష గురించి వెతికా. తెలుగు చిత్రాలు చూడటం ప్రారంభించా. పవన్‌కల్యాణ్, మహేష్‌బాబు, సాయి పల్లవి.. ఇలా కొందరి పేర్లు పలకడం నేర్చుకున్నా. ఇటీవలే 'చార్లీ 777' సినిమా హాల్లో చూశా.

చిన్నపిల్లోడే స్ఫూర్తి! ఆన్‌లైన్‌లో తెలుగు ఆడియోలు వినేదాన్ని. లాంగ్వేజ్ ట్రైనింగ్ ఫోరమ్స్‌లో ప్రశ్నలు అడిగేదాన్ని. తెలుగువాళ్లను పరిచయం చేసుకోవటానికి వారాంతాల్లో బయటికి వెళ్లేదాన్ని. తెలుగు వారితో మాట్లాడాలని తహతహలాడేదాన్ని. అచ్చులు, హల్లులు బాగా వచ్చు అనుకున్నాక.. మళ్లీ అడిగితే మర్చిపోయేదాన్ని. దీంతో కొన్నాళ్లు తెలుగుకి దూరంగా ఉన్నా. మా అక్క 2020 డిసెంబరులో చనిపోయింది. ఆ కష్టకాలంలో తెలుగు నేర్చుకోవటం మళ్లీ ఆరంభించా. కష్టంగా అనిపించేది. భాష నేర్చుకుంటుంటే ఉపశమనం కలిగినట్లుండేది. ఓ రోజు ఫ్రెండ్ ఇంటికి వెళ్లా. మూడో తరగతి చదివే తన కొడుకు జపనీస్, అరబిక్ భాషల్ని వేలి గుర్తులను పెట్టుకుంటూ నేర్చుకుంటున్నాడు. అది చూశాక నాలో స్ఫూర్తి రగిలింది. ఆ టెక్నిక్‌తోనే ఒకే రోజు ఒకటి నుంచి వంద వరకూ నేర్చేసుకున్నా. అందంగా రాయటం సాధన చేశా. గుణింతాలు నేర్చుకున్నాక.. పరిసరాల్లో కనిపించే వన్నీ తెలుగులో రాసుకునేదాన్ని. తెలుగులోనే మాట్లాడేదాన్ని. రోజుకు ఐదు గంటలు రాయటం, చదవటం సాధన చేసేదాన్ని. కొత్త పదం నేర్చుకుంటుంటే.. ప్రతిరోజూ కొత్త అనుభూతి. కొన్ని వేమన పద్యాలు, గాయత్రీ మంత్రం కంఠోపాఠంగా నేర్చుకున్నాక సిలికాన్ ఆంధ్ర మనబడి వాళ్లను కలిశా. అక్కడ వ్యాకరణం గురించి తెలుసుకున్నా. పాటలు రాయాలన్నదే ఆశయం!అలా రాయటం చిరాకు! ఒక్కసారి కొత్తపదం వింటే ఇట్టే గుర్తుండిపోతుంది. ప్రతి పదం తెలుగులో రాయాలని, తెలుగులోనే మాట్లాడాలనే ఇష్టం. అందుకే పెన్నును 'కలం' అని మాత్రమే అంటా. ఈస్ట్, వెస్ట్ అని ఇంగ్లీష్‌లో మాట్లాడను. 'తూర్పు, పడమర' అనే అంటా. ఏదో నేర్చుకున్నానంటే.. నేర్చుకున్నాను అనే బాపతి కాకుండా భాష విషయంలో పక్కాగా ఉంటా. తెంగ్లీష్ రాయడమంటే చిరాకు, అసహనం కూడా. ఎందుకంటే ఇంగ్లీష్‌లో 'పదాలు' అని రాస్తే.. దాన్ని 'పదాలు' అని చదవాలా? లేక 'పాదాలు' అని చదవాలా? తలకట్టు, దీర్ఘము.. మారినా అర్థమే మారుతుంది కదా! ఇలా రాస్తే భాష దెబ్బతింటుంది కాబట్టే పొరబాటున కూడా ఫోన్‌లో తెంగ్లీష్ చాట్ చేయను. తెలుగులోనే రాస్తా.

తెలుగు నేర్చుకునేందుకు ఆన్‌లైన్ గేమ్స్...ఇండియానాలో తెలుగు ప్రజలు తక్కువ. అందుకే విన్న వెంటనే వెంటనే అర్థం చేసుకోవటం, వేగంగా మాట్లాడటం రాదు. ఈ సమస్యలను త్వరలో అధిగమిస్తా. తెలుగు నేర్చుకోవడానికి.. నేను పడిన ఇబ్బందులు మరెవరూ పడకూడదు. తెలుగు అక్షరాలను సులువుగా గుర్తుపట్టడానికి డిజైన్స్, కొండ గుర్తులు, టిప్స్ చేశా. వీటితో ఓ మెటీరియల్ తయారు చేస్తున్నా. ప్రొటోటైప్ వర్క్ చేస్తున్నా. శబ్దం సాయంతో భాష నేర్చుకునే ఆన్‌లైన్ గేమ్స్ కూడా తయారు చేస్తున్నా. కోడింగ్ కూడా వచ్చు. అమెరికాలో ఐటీ వాళ్లకు పాఠాలు చెప్పా. కొన్ని సంగీత పరికరాలపై పట్టుంది. ఆ సంగీతజ్ఞానం వల్ల అచ్చులు, హల్లులు, విభక్తులను.. పాటలా హమ్ చేస్తూ గుర్తు పెట్టుకుంటా. రష్యన్ భాష రాయటం, కాస్త మాట్లాడటం వచ్చు. భాష నేర్చుకోవడమంటే ఆ ప్రాంతం సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవటం కూడా. నా వరకొస్తే తెలుగు నేర్చుకోవటానికి 'ద ఇన్‌టెన్సివ్ కోర్స్ ఆఫ్ తెలుగు లాంగ్వేజ్' పుస్తకం చాలా ఉపయోగ పడింది. హైదరాబాద్‌కి మళ్లీ వచ్చి.. స్క్రిప్ట్ రైటింగ్‌లో చేరతా. ఒక్క ఇంగ్లీష్‌పదం లేకుండా తెలుగు మాట్లాడాలి. చివరగా.. తెలుగు సినిమాలకు పాటలు రాయాలనేదే నా ఆశయం.

# ఆయుష్

## బాడీ షేమింగ్‌కు 'Brest Size' ఒక కారణమా?




ఒక వయసు వచ్చినప్పటి నుండి పెళ్ళై పిల్లలు పుట్టి మధ్యవయసు దాటే వరకు ఆడవాళు లోలోపల ఎక్కువగా బాధపడుతున్న అంశాలలో ముఖ్యమైనది వారి వక్షోజాల పరిమాణం(Brest Size) గురించి అనే విషయం తెలిస్తే ఆశ్చర్యం వేసినా ఇదే ముమ్మాటికీ నిజం. ప్రపంచ దేశాలలో అన్ని చోట్లా మహిళలు(%ఔశీఎవఅం%) ఈ వక్షోజాల పరిమాణం అనే అంశం గురించి సతమతమవుతున్నారు. వక్షోజాల పరిమాణం మరీ పెద్దగా ఉండటం కొందరి సమస్య అయితే, చాలా చిన్న పరిమాణం కలిగి ఉండి ఆత్మన్యూనతా భావానికి లోనయ్యేవాళ్ళు మరికొందరు. ARU యూనివర్సిటీ ప్రొఫెసర్ వీరెన్ స్వామి నిర్వహించిన ఒక సర్వేలో 40 దేశాల నుండి సుమారు 18,500 మంది మహిళలు పాల్గొన్నారు. వీళ్ళలో 48% మహిళలు ప్రస్తుతం తమకు ఉన్న పరిమాణం కంటే పెద్ద పరిమాణం వక్షోజాలు ఉంటే బాగుంటుందనే విషయాన్ని తెలిపారు. 23% మహిళలు చాలా చిన్న పరిమాణం వక్షోజాలు కలిగిఉన్నట్టు తెలిపారు, కేవలం 29% మహిళలు మాత్రమే తమ వక్షోజాల విషయంలో సంతృప్తిగా ఉన్నట్టు సర్వేలో నమోదు చేశారు. ఈ సర్వే మొత్తం 34 సంవత్సరాల నిర్ణీత వయసు కలిగిన మహిళల ద్వారా జరిగింది. వక్షోజాల పరిమాణం విషయంలో అసంతృప్తిగా ఉన్న మహిళలు వక్షోజాలను పరిశీలించుకునే అవకాశం తక్కువ ఉంటుంది. వక్షోజాలను అప్పుడప్పుడు శ్రద్ధగా పరిశీలించుకోకపోతే మహిళల్లో పెద్ద సమస్యగా చెప్పుకునే బ్రెస్ట్ క్యాన్సర్(Brest Cancer) ను గుర్తించడం కష్టమవుతుంది. ఈ నిర్లక్ష్యం వల్ల చాలామంది మహిళలు ఒక స్టేజి దాటిపోయిన తరువాత వైద్యుల(Doctors) దగ్గరే ఈ సమస్యను తెలుసుకోగలుగుతున్నారు.

ఇకపోతే వక్షోజాల పరిమాణం మీద అసంతృప్తిగా ఉన్న మహిళలు పర్సనల్ లైఫ్ విషయంలో కూడా అసంతృప్తిగా ఉన్నట్టు చెప్పడం బాధాకరమైన విషయం. వక్షోజాల పరిమాణం పెద్దగా ఉన్నా లేదా చిన్నగా ఉన్నా చుట్టూ ఉన్నవారినుండి బాడీ షేమింగ సమస్యను ఎదుర్కొంటూ ఉంటారు. ఈ బాడీ షేమింగ్ మహిళలను ఒత్తిడి లోకి నెడుతుంది. కొందరు దీనివల్ల యాంగ్జిటికి లోనవుతుంటారు. మంచి బట్టలు వేసుకోవడం దగ్గర నుండి, నలుగురిలో కలవడం వరకు అన్ని విషయాల్లో భయపడుతూ ఉంటారు. ఈ విషయం గురించి అతిగా ఆలోచిస్తూ జీవితానికి సంబంధించిన ఇతర విషయాల్లో సరిగ్గా దృష్టి పెట్టలేకపోవడం చాలామంది చేసే పొరపాటు. అన్నిటికంటే ముఖ్యంగా జీవిత భాగస్వామి(%హాఅటవ జూఖతీఅవతీ%) తమపట్ల ప్రేమ, ఆప్యాయత చూపిస్తూ దగ్గరగా ఉండాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. కానీ అసంతృప్తిగా ఉన్న వక్షోజాల పరిమాణం వల్ల జీవితభాగస్వామి ఆసక్తి చూపించకపోవడం, దగ్గరకు తీసుకోకపోవడం, ఇతరులను చూపించి పోల్చడం, ఎగతాళి చేసి మాట్లాడటం వంటివి చేస్తుంటారు. వీటన్నిటివల్ల మహిళలు బయటకు చెప్పుకోలేని ఒత్తిడిని మోస్తూ ఉంటారు.

ఈ సమస్యను చాలావరకు పౌష్టికారం తీసుకోవడం వల్ల అధిగమించవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వుపదార్థాలు, పాలు, పండ్లు, కండరాల పెరుగుదలకు తోడ్పడే గుడ్లు, డ్రై ఫ్రూట్స్ మొదలైనవి ఆహారంలో భాగం చేసుకుంటే ఈ వక్షోజాల అసంతృప్తి నుండి బయటపడచ్చు. అంతేకాకుండా ఫిజిషియన్స్ సూచించే కొన్నిరకాల వ్యాయామాలు చెయ్యడం వల్ల పరిమాణాన్ని పెంచుకోవడం, జారినట్టుగా ఉండే వక్షోజాలను బిగుతుగా మార్చుకోవడం సాధ్యమవుతుంది.

## ఫాస్టింగ్ మిస్టేక్స్



ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ చేస్తున్నా కొంతమంది బరువు తగ్గరు. ఇలా జరగడానికి మనం అనుసరిస్తున్న ఫాస్టింగ్‌లో లోపాలు ఉండడమే కారణం. వాటిని సరిదిద్దుకుంటే ఫలితం కనిపిస్తుంది.

పాల ఉత్పత్తులు: కొంతమందికి పాల ఉత్పత్తుల ఇంటాలరెన్స్ ఉంటుంది. దాంతో వాళ్ల శరీరాలు ఇన్‌ఫ్లమేషన్‌కు గురై, కార్టిసాల్ పెరిగిపోతుంది. ఇది అధిక బరువు తగ్గడానికి అవరోధంగా మారుతుంది. ఈ ఇబ్బంది తొలగాలంటే ఫాస్టింగ్‌లో పాల ఉత్పత్తులను కూడా చేర్చి, కనీసం నెల రోజుల పాటు వాటి జోలికి వెళ్లకుండా ఉండాలి. ఆ నెల రోజుల్లో బరువు తగ్గుతున్నట్టు గమనిస్తే, అదే తరహా ఫాస్టింగ్‌ను కొనసాగించాలి.

మధ్యలోనే వదిలేయడం: తక్కువ క్యాలరీలతో రోజంతా గడపవలసి ఉంటుంది కాబట్టి ఇంటర్‌మిటెంట్ ఫాస్టింగ్ ఎక్కువ రోజులు కొనసాగించడం ఎవరికైనా కష్టమే! అయితే ఉపవాసం వల్ల చీకాకు, కోపం పెరుగుతున్నా, నీరసం ఆవరిస్తున్నా వారం రోజుల్లోనే ఉపవాసానికి స్వస్థి చెప్పేయాలి అనిపిస్తుంది. నిజానికి సరైన ఉపవాస విధానాన్ని ఎంచుకుంటే ఇలాంటి ఇబ్బందులేవీ ఉండవు. కాబట్టి డైటీషియన్ సూచనలు, సలహాలు పాటిస్తూ ఆకలిని అదుపులో ఉంచే ఆహారంతో ఉపవాసం కొనసాగించాలి. కొవ్వు భయం: మన శరీరాలు ఆరోగ్యకరమైన కొవ్వుల మీదే ఆధారపడతాయి. మన కాలేయం కొవ్వును కీటోన్లుగా విడగొడుతుంది. వీటితో మన శరీరానికి అవసరమైన శక్తి సమకూరుతుంది.



## కరివేపాకు చికెన్



కావలసినవి: చికెన్ - అరకిలో, ఉల్లిపాయ - ఒకటి, అల్లం - అంగుళం ముక్క, వెల్లుల్లి - నాలుగు రెబ్బలు, పచ్చిమిర్చి - రెండు, ధనియాల పొడి - ఒక టేబుల్‌స్పూన్, పసుపు - ఒక టీస్పూన్, ఉప్పు - రుచికి తగినంత, కొత్తిమీర - ఒక కట్ట, నూనె - సరిపడా.

మసాలా కోసం: కరివేపాకు - నాలుగు కట్టలు, దాల్చిన చెక్క - అంగుళం, అనాసపువ్వు - ఒకటి, యాలకులు - రెండు, సోంపు - రెండు టీస్పూన్లు, ఎండుమిర్చి - రెండు, మిరియాలు - ఒక టీస్పూన్.

తయారీ విధానం: ముందుగా చికెన్‌ను శుభ్రంగా కడిగి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కాస్త వేడి అయ్యాక కరివేపాకు, దాల్చినచెక్క, అనాస పువ్వు, యాలకులు, సోంపు, ఎండుమిర్చి, మిరియాలు వేసి డ్రై రోస్ట్ చేసుకోవాలి. చల్లారిన తరువాత మిక్సీలో వేసి పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్‌పై మందంగా ఉన్న పాన్ పెట్టి నూనె వేసి కాస్త వేడి అయ్యాక అల్లం, వెల్లుల్లి వేసి వేగించాలి. తరువాత ఉల్లిపాయలు వేయాలి. ఉల్లిపాయలు వేగిన తరువాత పచ్చిమిర్చి, పసుపు, చికెన్ వేసి కలుపుకోవాలి. చికెన్ ముక్కలు కాస్త ఉడికిన తరువాత రెడీ చేసి పెట్టుకున్న కరివేపాకు మసాల, ధనియాల పొడి వేసి కలుపుకోవాలి. తగినంత ఉప్పు వేసి చికెన్ ముక్కలు బాగా ఫ్రై చేసుకోవాలి. ఒకవేళ మసాల పాన్ అడుగుభాగంలో మాడిపోతున్నట్లయితే కొద్దిగా నీళ్లు పోసుకోవచ్చు. మూత పెట్టి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. చివరగా కొత్తిమీర వేసి సర్వ్ చేసుకోవాలి.

## బ్యాంబూ షూట్స్ చికెన్

బ్యాంబూ షూట్స్ చికెన్ కావలసినవి: చికెన్ - ఒకకిలో, టొమాటోలు - రెండు, వెల్లుల్లి - ఐదు రెబ్బలు, అల్లం - రెండు అంగుళాల ముక్క, పచ్చిమిర్చి - ఎనిమిది, బ్యాంబూ షూట్స్ - అర కప్పు ముక్కలు, క్యాబేజీ తురుము - అరకప్పు, ఉల్లిపాయ - ఒకటి, ఉప్పు - రుచికి తగినంత.

తయారీ విధానం: ముందుగా చికెన్‌ను శుభ్రంగా కడిగి నీళ్లు లేకుండా వంచి పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌పై పాత్రను పెట్టి అల్లం, వెల్లుల్లి, పచ్చిమిర్చి వేసి వేగించాలి. తరువాత క్యాబేజీ తురుము, బ్యాంబూ షూట్స్ వేసి కొద్దిగా ఉప్పు వేసి కలపాలి. మూత పెట్టి కాసేపు ఉడికించాలి. క్యాబేజీ ఉడికిన తరువాత చికెన్ ముక్కలు, టొమాటో ముక్కలు వేసి కలియబెట్టుకోవాలి. కొద్దిగా నీళ్లు పోసి మూత పెట్టి చిన్న మంటపై చికెన్ మెత్తగా అయ్యే వరకు ఉడికించాలి. చివరగా గుండ్రంగా తరిగిన ఉల్లిపాయలు, కొన్ని బ్యాంబూ షూట్స్ ముక్కలతో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి.

# అంతర్యామి

## మార్పును ఆహ్వానిద్దాం!




మరో కొత్త సంవత్సరం వచ్చింది. మరి మిమ్మల్నీ, మీ జీవితాన్నీ మీరు కోరుకొనే విధంగా, మీకు కావలసిన విధంగా... అంటే 'కొత్త'గా మలచుకోవాలని అనుకుంటున్నారా? ఆ అవసరం ఉందనుకుంటున్నారా? ఆ కోరిక ఉంటే... ఒక శక్తిమంతమైన ప్రక్రియను అనుసరించాలి. ఎటువంటి బాహ్య పరిస్థితినైనా ఎదుర్కోగలిగే గొప్ప అంతర్గత శక్తిని ఆ ప్రక్రియ మీకు అందిస్తుంది. నిజానికి ఈ జీవితమే ఒక ప్రక్రియ. దీనిలో తనకంటూ ఒక వ్యక్తిత్వాన్నీ, ఒక నిర్దిష్టమైన ప్రతిరూపాన్నీ ప్రతి మనిషీ సృష్టించుకుంటాడు. అలా సృష్టించుకొనే ఆ ప్రక్రియకు వాస్తవికతతో చాలా సందర్భాల్లో సంబంధం ఉండదు. అలాగే ఆ ప్రతిరూపానికీ. మీ అంతర్గత స్వభావానికీ కూడా సంబంధం ఉండదు. అది చాలా సార్లు మీకు తెలియకుండానే మీరు సృష్టించుకున్న ఒక ప్రతిరూపం. చాలా కొద్దిమంది మనుషులు మాత్రమే తమ ప్రతిరూపాన్ని చేతనాత్మకంగా తమ ప్రతిరూపాన్ని సృష్టించుకుంటారు. మిగిలినవారు అచేతనంగా, తమతమ బాహ్యపరిస్థితుల రీత్యా, తమతమ ధోరణులను రీత్యా దాన్ని తయారు చేసుకుంటారు. అయితే, మనం ఈ ప్రతిరూపాన్ని పూర్తి స్పృహతో, మనకు కావలసినట్టు, మనం ఎలా ఉండాలనుకుంటున్నామో అలా... ఎందుకు సృష్టించుకోకూడదు? మీకు తగిన తెలివి తేటలు ఉంటే, మీరు తగినంత చేతనతో ఉంటే... మీ ప్రతిరూపాన్ని మీకు ఎలా కావాలంటే అలా... అంటే పూర్తిగా ఒక కొత్త ప్రతిరూపాన్ని సృష్టించుకోవచ్చు. ఇది పూర్తిగా సాధ్యమే! కానీ దీని కోసం మీరు 'పాత'ను వదిలెయ్యడానికి సిద్ధంగా ఉండాలి. కొత్తదనాన్ని ఆహ్వానించినప్పుడు ఇది తప్పనిసరి. నిజంగా మీరు ఎవరో, మీరు ఎలా మారాలనుకుంటున్నారో, ప్రపంచానికి మీరు ఎలా కనిపించాలనుకుంటున్నారో ఆలోచించండి. లోకం ముందు నటించకండి. మీ అంతర్గత స్వభావం ఎలాంటిదో దానికి దగ్గరగా మీ ప్రతిరూపాన్ని సృష్టించుకోండి. మరి ఆ ప్రతిరూపం ఎలా ఉండాలనుకుంటున్నారు? అది చుట్టూ ఉన్నవారితో సామరస్యంగా, తక్కువ సంఘర్షణతో ఉండే ఒక రూపం. మన అంతర్గత స్వభావం ఎలాంటిది? అది నిశ్శబ్దంగా ఉంటుంది. కానీ చాలా శక్తిమంతమైనది. మన ఆలోచనలకూ, ఊహలకు తగిన శక్తి ఉంటే, ఆ శక్తిని సక్రమంగా వినియోగించుకుంటే అవి మన కర్మబంధనాలను సైతం తెంచగలవు. మీరు కొత్తగా మారాలంటే... మీలో ఉన్న స్థూలమైన అంశాలను, అంటే మీ పరిమితులను తొలగించుకోవాలి. మీ కొత్త ప్రతిరూపం ఎలా ఉండాలో ఆలోచించుకోండి. మీ ఆలోచనలూ, భావోద్వేగాల ప్రాథమిక స్వభావం ఎలా ఉండాలో నిర్ణయించుకోండి. అది మునుపటికంటే మెరుగైనదా? కాదా? అని పరిశీలించుకోండి. మీరు కోరుకొనే కొత్తదనం పాతదానికన్నా ప్రమాదంగా ఉంటే ప్రయోజనం లేదు. అందుకే నిర్ణయం తీసుకోవడానికి ముందు అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకోండి. అందుకోసం ప్రశాంతమైన సమయాన్ని ఎంచుకోండి. విశ్రాంతిగా కూర్చోండి. మీలో మీరు కోరుకుంటున్న మార్పులేమిటో గుర్తుచేసుకోండి. ఒక సరికొత్త వ్యక్తిని ఊహించుకోండి. ఆ కొత్త ప్రతిరూపం ఎక్కువ మానవత్వంతో, ఎక్కువ సమర్థతతో, మరింత ఎక్కువ ప్రేమపూరితంగా ఉందా? అనేది చూడండి. మీరు కోరుకున్న కొత్తదనం దానిలో కనిపిస్తే ఆ ఊహను మరింత బలోపేతం చేయండి. మీలో సజీవం చేయండి. ఆ కొత్తదనం మీ ఆలోచనల, భావోద్వేగాల, మీరు చేయగలిగే పనుల పరిమితులను దాటేదిగా ఉండాలి. అలాంటి మార్పుతో కొత్త సంవత్సరాన్ని ప్రారంభిద్దాం.కరోనా మహమ్మారి దేశమంతటా వ్యాపించడంతో, మనం ఇప్పుడు సంధి కాలంలో ఉన్నాం. మహమ్మారి తరువాత, ఈ దేశ నిర్మాణం కోసం మన కార్యాచరణ ఏకాగ్రతతో, ఉద్ధృతంగా ఉండాలి.

# క్రోసూరు లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా ఘనంగా..







క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 12 .మండలం కేంద్రమైన క్రోసూరు గ్రామ శివారులోచెరువుదగ్గరశ్రీఅభయఆంజనేయస్వామివారివిగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా మేళ తాళాలతో జరిగింది. మూడు రోజుల పాటు హెూమాలు, యజ్ఞాలుయాగాలు నిర్వహించటంజరిగిందని ఆలయ నిర్వాహకులు , అర్చకులు తెలిపారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ నాయకులు కంచేటి సాయిబాబు పాల్గొని పూజలు నిర్వహించి, తాళాయపాలెం పీఠాధిపతులు శ్రీ శ్రీ శివస్వామి ఆశీస్సులు పొందారు, క్రోసూరు మాజీ యార్డ్ చైర్మన్ కాంద్రు కాశీయ్య తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈకార్యక్రమంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆలయ కమిటీ సభ్యులు సి.కామేశ్వరావు, కె. కృష్ణారావు, కె.గురనాథం, వి.బాలకృష్ణ,కె.రామాంజనేయులు,కె.కొండలరావు, కె.అంజిరెడ్డి, బి.వెంకటేశ్వరశర్మ, యంనాగేశ్వరరావు,యు.రోశయ్య, యం. రామాంజనేయులు, ఎ.వెంకట్రావు,అన్నదాన కార్యక్రమంలోభక్తులు, ప్రజలు సుమారుగా పదివేలు మంది పాల్గొన్నారు.

# క్రోసూరు లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం





క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 12 పల్నాడు జిల్లా కోసూరులో బుధవారం శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ఆవిష్కరణ, ప్రతిష్ట సందర్భంగా భక్తులకు క్రోసూరు పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ దనూష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సాంబశివరావు ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు హెల్త్ అసిస్టెంట్లు ప్రేమ రాజు, ప్రహ్లాద్ ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట 7వ వార్షికోత్సవం.







ఎటపాక మండలం,(పలనాడు జ్యోతి)పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగి 6 వ వార్షికోత్సవం పూర్తి అవుతున్న సందర్భంగా మార్చి 12 బుధవారం అంగరంగ వైభవంగా వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఉదయం ఆంజనేయస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలతో అంకురార్పణ, దీపారాధన చేసి పూజలు ఆలయ పూజారి జక్కుల.శంకర్ ఆధ్వరంలో హనుమాన్ చాలీసా పారాయణం,రుద్ర సూక్తమ, ఫల పంచామృతలు 14 రకాల ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకం 108 కలశాలతో , తమలపాకులతో ప్రత్యేక పూజా నిర్వహించారు భక్తులు పూజలందుకొని తీర్థప్రసాద వితరణ స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కూడా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవనాసి శ్రీను,గళ్ళ. సముద్రం, వాంశెట్టి. కిట్టయ్య, వాసం ధర్మయ్య, రాము,బూర. హరి, రాముపూనెం. దుర్గ, బుద్దుల.జానకి,బుద్దుల.నాగేష్ స్వామి ,తదితరులు పాల్గొన్నారు

# గూగూడును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి : దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

నార్పల (అనంతపురం) : పలనాడు జ్యోతి:శింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండలంలో జరిగే గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి అని ప్రతి ఏడాది లక్షలాదిమంది భక్తులు గూగూడు గ్రామానికి తరలివస్తారని భక్తుల సౌకర్యార్థం గూగూడులో పలు మౌలిక సౌకర్యాలతో పాటు గూగూడు గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అదేవిధంగా,శింగనమలలోని శ్రీ రుష్య శ్రుంగ మునీశ్వర దేవాలయం,బుక్కరాయసముద్రం మండలం లోని దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయాల అభివఅద్ధికి తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణ రెడ్డి కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు.నియోజకవర్గ పరిధిలోని గూగూడు కుల్లాయిస్వామీ వారి ఉత్సవాలకు దేశంలోని పలు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గంటారని,

ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ,పర్యాటక పుణ్యక్షేత్రం గా గుర్తింపు తో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అలాగే శింగనమల మండలంలోని పురాతన చరిత్ర కలిగి, కొండలో ఉన్న శ్రీ రుష్య శ్రుంగ మునీశ్వర దేవాలయానికి రోడ్డు సౌకర్యం కల్పించి గుడి అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని మంత్రి ని కోరారు. అలాగే బుక్కరాయసముద్రం మండల కేంద్రం లోని దేవరకొండ కొండమీదరాయుడి దేవాలయంలో ఇటీవల దక్షిణ భారతదేశంలోని అరుణాచాల అఖండ జ్యోతి తర్వాత మొట్టమొదటి సారిగా ఇక్కడ అఖండ జ్యోతి ఏర్పాటు చేయబడిందని. ఇక్కడ గత ప్రభుత్వ హయాంలో దేవాలయ భూమికి సంబంధించి అక్రమానలు తొలగించి, భక్తులకు గిరి ప్రదర్శన కొరకు సౌకర్యాలు కల్పించాలని వినతి చేశారు. సమస్యలన్నీ విన్న మంత్రి వాటిపై సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

# హెూ ఎగిరే మనసే.. ట్యూన్ లో ప్రయోగం



ప్రేమికుల గుండె గిల్లే మనసును సుతారంగా తాకే ఒక అందమైన పాట విని చాలా కాలమే అయ్యింది. స్వరాల హెూరులో సాహిత్యం వినిపించేది కూడా తక్కువే. ఇక ఇటీవలి కాలంలో లిరికల్ వ్యాల్యూస్ కంటే ట్యూన్ బేస్డ్ గానం యూత్ ని అలరిస్తోంది. ఇప్పుడు ఫ్యామిలీ అండ్ లవ్ ఎంటర్ టైనర్ కళ్యాణం కమనీయం సాంగ్ దీనిని ప్రతిబింబిస్తోంది. 2023 సంక్రాంతి కానుకగా జనవరి 14 న ఈ సినిమా విడుదల కానుంది. కాన్సెప్ట్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సంతోష్ శోభన్ – ప్రియా భవానీ శంకర్ యూత్ హార్ట్ బీట్ ని టచ్ చేసే ప్రేమికులుగా నటించారు. ఇటీవలే విడుదలైన మొదటి పాట ఓ మానస ఇప్పటికే ఆకట్టుకుంది. తాజాగా హెూ ఎగిరే అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి కృష్ణకాంత్ సాహిత్యం అందించగా..శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించారు. కపిల్ కపిలన్ ఈ పాటను ఆలపించారు. యువహృదయాలను మీటే రొమాన్స్ ఈ పాటలో ప్రత్యేకం. ట్యూన్ పెప్పీగా ట్రెండీగా నేటితరానికి కనెక్టవుతుందనడంలో సందేహం లేదు. మ్యూజిక్ పరంగా డిఫరెంట్ ఇన్ స్ట్రుమెంటేషన్ ని శ్రవణ్ ప్రయత్నించారు. అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దేవి ప్రసాద్ – పవిత్ర లోకేష్ కీలక పాత్రల్లో నటించారు. కేదార్ శంకర్ ఓ ముఖ్యమైన పాత్రలో నటించారు . కార్తీక్ ఘట్టమనేని (సినిమాటోగ్రాఫర్) ..రవీందర్ (ప్రొడక్షన్ డిజైనర్) పనితనం ఈ ఫీల్ గుడ్ మూవీకి అదనపు అస్సెట్ కానుంది.

రేస్ లో దూసుకెళుతున్న యువహీరో..


యంగ్ హీరో సంతోష్ శోభన్ ఇటీవలే మంచి రోజులు వచ్చాయి చిత్రంతో సక్సెస్ ని ఖాతాలో వేసుకున్నాడు. మారుతి దర్శకత్వం వహించిన ఈ సినిమా చిన్న సినిమాల్లో పెద్ద విజయం సాధించింది. పేపర్ బోయ్ ఏక్ మినీ కథ చిత్రాలతో నటుడిగా ప్రూవ్ చేసుకున్న సంతోష్ మంచి రోజులు వచ్చాయి తో కమర్శియల్ హీరోగాను ట్రాక్ లోకి వచ్చాడు. ప్రస్తుతం యంగ్ హీరో లైనప్ ఆకట్టుకుంటోంది. ఒక సినిమా సెట్స్ లో ఉండగానే మరో చిత్రంలో ఛాన్స్ అందుకుంటున్నాడు.

# పండగ చేసుకుని రెండేళ్లయింది : రవితేజ




మాస్ మహారాజా రవితేజ నటించిన లేటెస్ట్ ఎంటర్ టైనర్ 'ధామాకా'. ఈ ఏడాది ప్రారంభంలో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల్ని దక్కించుకున్నా రవితేజ 'ధమాకా' మూవీతో మళ్లీ సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేశాడు. ఈ ఏడాది ప్రారంభంలో 'ఖిలాడీ' ఆ తరువాత 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల్ని ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాల తరువాత యాక్షన్ ఎంటర్ టైనర్ 'ధమాకా'తో ఊహించని విధంగా సక్సెస్ ని సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తున్నాడు. సక్సెస్ పండగ చేసుకుని దాదాపు రెండేళ్లు అవుతోందని ఈ సందర్భంగా రవితేజ గుర్తు చేసుకున్నారు 'ధామాకా' మూవీ బాక్సాఫీస్ వద్ద రాంపేజ్ని కొనసాగిస్తున్న నేపథ్యంలో చిత్ర బృందం సక్సెస్ సెలబ్రేషన్స్ ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రవితేజ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధమాకా' కోసం పని చేసిన టెక్నీషియన్స్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎడిటర్ ప్రవీణ్ పూడి ఆర్ట్ డైరెక్టర్ నాగేంద్ర ఫైట్ మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ లకు థాంక్స్ అన్నారు. టెక్నీషియన్స్ అంతా అద్భుతంగా పని చేశారని కార్తీక ఘట్టమనేని ఎక్స్ లెంట్ విజువల్స్ ఇచ్చాడన్నారు. సినిమాలో అందరం అందంగా వున్నామంటే దానికి కారణం కార్తీక్ ఘట్టమనేనినే అన్నారు. సినిమా విజయానికి ప్రధాన కారణం మా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ అని తనుసాలీడ్ మ్యూజిక్ ని అందించాడని ఈ సినిమాతో తను నెక్స్ట్ లెవెల్ కి వెళతాడన్నారు. 'ధమాకా' సక్సెస్ కి మరో కారణం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారని వారు సినిమాని ప్రమోట్ చేసిన విధానం సినిమాపై వారు చూపించిన పాజిటివిటీ చాలా ఆనందాన్ని కలిగించిందన్నారు. విశ్వప్రసాద్ వివేక్ అద్భుతమైన వ్యక్తులని ఈ బ్యానర్ లో నేను వరుసగా సినిమా చేస్తానని తెలిపారు. తులసీగారు చమ్మక్ చంద్ర జయరాం గారు చిరాగ్ ఇలా అందరూ అద్భుతంగా నటించారన్నారు. రావు రమేష్ హైపర్ ఆది 'ధమాకా'లో మరో హైలైట్. పాత సినిమాల్లో రావు గోపాల్ రావు అల్లు ఆరమలింగయ్య గారిలా అద్భుతంగా వినోదాన్ని పండించారని తెలిపారు. శ్రీలీల సినిమాకు మరనో అదనపు ఆకర్షణగా నిలిచింది. అందం అభినయంప్రతిభ అన్నీ తనలో వున్నాయన్నారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో తను పెద్ద స్టార్ అవుతుందన్నారు. సినిమా విజయానికి ప్రసన్నకుమార్ డైలాగ్ లు మరో కారణమని తను రాసిన డైలాగ్ లని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. 'ఇంద్ర' స్పూఫ్ పర్సర్ బైక్ సాంగ్ ఐడియా తనదేనన్నారు. రామజోగయ్య శాస్త్రి కాసర్లశ్యామ్ మంచి సాహిత్యాన్ని అందించారని సినిమాకు త్రినాథరావు నక్కిన డ్రైవర్ నేను కండక్టర్ అంటూ నవ్వులు కురిపించారు. త్రినాథరావు ప్రసన్న కాంబో ఎప్పుడూ సూపర్ హిట్టే. సెకండ్ హ్యాట్రిక్ లోకి ఎంటరయ్యారు. ధమాకా సినిమాకు అభిమానులు చేసిన హడావిడీ అంతా ఇంతా కాదని పండగ చేసుకుని రెండేళ్లవుతోందని ఇకపై పండక్కి గ్యాప్ ఇవ్వొద్దు. పండగమీద పండగ చేసుకోవాలి' అన్నారు.

# ఆయన డైరెక్షన్ లో చేయాలని ఉందన్న ప్రభాస్..!



రెబల్ స్టార్ ప్రభాస్ బాహుబలి తో తన స్థాయిని పాన్ ఇండియా రేంజ్ కు పెంచుకున్నాడు. బాహుబలి తర్వాత తన ప్రతి సినిమా నేషనల్ వైడ్ రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు ప్రభాస్. అలాంటి ప్రభాస్ తనకు ఒకరి డైరెక్షన్ లో సినిమా చేయాలని ఉందని చెప్పాడు. లేటెస్ట్ గా బాలకృష్ణ అన్ స్టాపబుల్ షో లో గెస్ట్ గా వచ్చిన బాలయ్య ఆ షోలో తనకు డైరెక్టర్స్ లో మణిరత్నం గారంటే ఇష్టమని చెప్పాడు. ఆయన డైరెక్షన్ లో సినిమా చేయాలని ఉందన్న ఆసక్తిని చెప్పాడు ప్రభాస్. ఆయనతో పాటు బాపు గారి డైరెక్షన్ అంటే ఇష్టమని అన్నారు ప్రభాస్. బాపు గారి డైరెక్షన్ చేస్తున్నారనే తాను శ్రీరామరాజ్యం చేశానని అన్నారు బాలయ్య. పెదనాన్నతో భక్త కన్నప్ప తీసింది కూడా బాపు గారే అన్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. బాపు గారి డైరెక్షన్ లో ప్రభాస్ సినిమా ఎలాగు చూడలేకపోయాం. సో ప్రభాస్ తనకు ఇష్టమైన మణిరత్నం డైరెక్షన్ లో అయినా సినిమా చేస్తాడేమో చూడాలి.ప్రభాస్ చేస్తాను అంటే మణిరత్నం కూడా ఆయనకు తగిన కథ సిద్ధం చేసి సినిమా చేసే అవకాశం ఉంది. ప్రభాస్ మణిరత్నం సినిమా అంటే ఆ మూవీ రేంజ్ వేరే లెవల్ లో ఉంటుంది. ప్రస్తుతం ప్రభాస్ సలార్ ఆదిపురుష్ ప్రాజెక్ట్ కె రాజా డీలక్స్ సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలన్ని పూర్తయ్యాక కానీ ప్రభాస్ తన నెక్స్ట్ సినిమా చేసే ఛాన్స్ లేదు. సందీప్ వంగతో స్పిరిట్ కూడా ఈ సినిమాల తర్వాతనే ఉంటుందని తెలుస్తుంది.




# ఇస్మార్ట్ అందాల నిధి దాన్ని ఎక్కువ నమ్ముతుందట!



ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ హీరోయిన్ గా తమిళంతో పాటు తెలుగులో కూడా చాలా సినిమాల్లో నటించింది. కానీ ఇప్పటి వరకు ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. అంతే కాకుండా హీరోయిన్ గా వరుసగా ఆఫర్లను దక్కించుకోలేక పోతుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. అయినా కూడా ఈమెకు తెలుగు లో స్టార్ హీరోలకు జోడీగా ఆఫర్లు రావడం లేదు. హరి హర వీరమల్లు సినిమా విడుదల అయ్యి భారీ విజయం సాధిస్తే అయినా నిధి అగర్వాల్ కు తెలుగు లో ఆఫర్లు వస్తాయేమో చూడాలి. తాజాగా నిధి అగర్వాల్ ఒకానొక సందర్భంగా అదృష్టం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సినిమా రంగంలో రాణించాలి అంటే అందం ప్రతిభతో పాటు అదృష్టం కూడా ఉండాలి. అదృష్టం అనేది లేకపోతే ఎవరికి ఏది కలిసి రాదు. సినిమా రంగంలో అదృష్టం అనేది అత్యంత కీలకం. కొన్ని కథలు వినడానికి అద్భుతంగా ఉంటాయి. కానీ సినిమా వేరే విధంగా వస్తుంది. విన్నప్పుడు.. పేపర్ పై ఉన్నప్పుడు కథలు సుమారుగా అనిపిస్తాయి. కానీ సినిమా గా వచ్చి భారీ విజయాలను సొంతం చేసుకుంటాయి. అందుకు కారణం 90 శాతం అదృష్టమే అంటూ నేను భావిస్తాను అంటూ నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. తనకు అదృష్టం కలిసి రావడం లేదు అన్నట్లుగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేసింది. కథలను పూర్తి స్వేచ్ఛ గా ఎంపిక చేసుకునే స్థాయికి నేను చేరుకోలేదు అన్నట్లుగా కూడా నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. డాన్స్ కు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటించాలని తాను కోరుకుంటున్నట్లుగా పేర్కొంది. ఇప్పటి వరకు పలు భాషల్లో నటించినా కూడా అన్నీ ఒకే తరహా పాత్రలను తాను చేసినట్లుగా ఆమె చెప్పింది. కమర్షియల్ సినిమాల్లో నటిస్తున్న కారణం గా ప్రతి పాత్ర కూడా ఒకేలా ఉంటుందని ఆమె చెప్పింది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)